కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 01, జూలై 2025 | 16 పేజీలు



- ఫిలిప్పీన్స్ దేశానికి 1000 మెట్రిక్ టన్నుల బ్రోకెన్ రైస్ ఎగుమతి
- యాసంగిలో వరి ధాన్యం 50 వేల మెట్రిక్ టన్నుల అదనంగా దిగుబడి..
- సవ్యంగా సాగిన యాసంగిలో ధాన్యం కొనుగోలు
- రేషన్ బియ్యం అక్రమ రవాణా పై కొరడ
- రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వ చేసిన 41 మంది పై 6a కేసులు
- 1149 క్వింటాళ్ల దొడ్డు బియ్యం, 860 క్వింటాల సన్న బియ్యం స్వాధీనం

# పెరిగిన వరి ధాన్యం దిగుబడి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: గతంలో కంటే ఈ సంవత్సరం యా సంగీలో 50వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి రావడం,20 23 నుండి 20 25 సంవత్సరం వరకు ప్రభుత్వానికి ఒక 14 481 ఏసీకేలా ధాన్యాన్ని అప్పగించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలులో ఎలాంటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు రైస్ మిల్లు తరలింపు రైతుల వివరాలు నమోదు తో పాటు వెనువెంటనే రైతులకు ఖాతాల్లో డబ్బులు పడ్డాయి. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పౌరసరఫరాల ఆదేశాల మేరకు పౌరసరఫర అధికారి మరియు సిబ్బంది ఎప్పటికప్పుడునిరంతరంగా పర్యవేక్షిస్తూ ఎక్కడ అవినీతి అక్రమాలకు పాల్పడకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎంఆర్ పురోగతిమరియు ప్రజా పంపిణి వ్యవస్థని అలాగే ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం సవ్యంగా దానం కొనుగోలు , రైస్ మిల్లులకు ధాన్యం తరలింపు,సీఎంఆర్ ధాన్యం రైస్ మిల్లుల నుండి సేకరణ ప్రతి నెల సమావేశాలు పెట్టి ఎప్పటికప్పుడు ప్రభుత్వ దేశాలు అధికారులు అమలు చేస్తూ ధాన్యం సేకరణ కొనుగోలు రైస్ మిల్లుల నుండి సీఎంఆర్ సేకరణ చేయడం జరిగింది.

3లో

## మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



16లో...

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: మిడ్ మానేర్ ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు. మిడ్ మానేర్ ప్రాజెక్ట్ బోయినపల్లి మండలంలోని ముంపు గ్రామాలు కొదురుపాక, వరద వెల్లి, నీలోజిపల్లి గ్రామాలకు చెందిన నిర్వాసితులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు.

## ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలుర హాస్టల్‌లో

# ఫుడ్ పాయిజన్



◆ ఇద్దరు విద్యార్థులకు అస్వస్థత.. ◆ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడవకముందే జమ్మికుంట పట్టణ శివారు లోని సర్కారు సాంఘీక, సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం రాత్రి విద్యార్థులు తిన్న ఆహారం ఫుడ్ పాయిజన్ కావడంతో తొమ్మిది తరగతి చదువుతున్న హర్షవర్ధన్, మణిశరణ్‌లకు ఒక్కసారిగా వాంతులు, విరోచనలు కావడంతో సోమవారం ఉదయం హుటాహుటిన జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు తరలించారు.

16లో...

## అభివృద్ధి పనుల జాప్యంపై ఎమ్మెల్యే గంగుల ఆగ్రహం



3లో

కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎక్కడ కూడా అభివృద్ధి పనులు జరిగిన దాఖలాలు లేవని బిఆర్ఎస్ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు.ఎక్కడిక్కడ అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## పదవి విరమణ పొందిన టైపిస్టు మసూద్‌కు ఘన సన్మానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో టైపిస్టుగా పని చేస్తున్న ఎండి మసూద్ సోమవారం 61 సంవత్సరాల వయస్సు నిండిన నేపథ్యంలో పదవి విరమణ పొందారని జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ తెలిపారు. సోమవారం జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని డిపిఆర్ఓ కార్యాలయంలో పదవి విరమణ పొందుతున్న టైపిస్టు మసూద్‌కు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ మాట్లాడుతూ, గత 29 సంవత్సరాలుగా పెద్దపల్లి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో ఎండి.మసూద్ తన సేవలను నిర్విరామంగా అందించి పదవి విరమణ పొందారని తెలిపారు. పదవి విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. 29 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి, మరో అంకానికి ప్రారంభం అవుతుందని అన్నారు. ప్రజలకు వివిధ దశలలో దశాబ్దాల పాటు సేవలు అందించిన ఎం.డి. మసూద్, వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని, మిగిలిన జీవితం ప్రశాంతంగా గడవాలని కోరుకుంటున్నట్లు ఇన్‌ఛార్జి డిపిఆర్ఓ తెలిపారు. అనంతరం పదవి విరమణ పొందిన టైపిస్టు ఎండి.మసూద్‌కు పౌరసంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది, బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ స్టాఫ్, బంధు మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## బలుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా బహుజన్ సమాజ్ పార్టీ

### బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ రామచంద్రం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



బలుగు బలహీన వర్గాల ప్రజలకు బహుజన సమాజ్ పార్టీ అండగా ఉంటుందని సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ రామచంద్రం అన్నారు . సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ రాజన్న ఉమ్మడి జిల్లాల ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు కుంట శ్రీనివాస్ గారి అధ్యక్షతన చేనేత వస్త్ర పరిశ్రమ సంఘంలో నిర్వహించారు . ఈ సందర్భంగా సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ , బి. ఆర్. ఎస్ బడుగు బలహీన వర్గాల పేదలను మోసం చేస్తుందన్నారు. పార్టీలన్నీ భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నాయన్నారు . బీజేపీ అనుసంద సంస్థ అయినా ఆర్‌ఎస్ఎస్ భారత రాజ్యాంగం రాస్తున్న రోజుల్లోనే భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేశారన్నారు . భారత రాజ్యాంగాన్ని కాపాడి పేద ప్రజలకు మేలు చేసే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకన్న , జోనల్ ఇన్చార్జి కల్లేపల్లి రాజేందర్ ,జగిత్యాల జిల్లా అధ్యక్షులు సంపత్ కుమార్ ,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బంద్ పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని,ప్రభాతవార్త:



జార్జిరెడ్డి పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో జూలై 3,4 తేదీల్లో నిర్వహించే 48 గంటల విద్యా సంస్థల బంద్ జయప్రదం కోరుతూ గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు రత్న నరేష్ మాట్లాడుతూ బంద్‌లో విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్యా రంగ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రకటించాలని, లేని యెడల విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోనిక, రజిత, శారద, లావణ్య, చరణ్య, రమాదేవి, దేవకీ, రమ్య, మనీషా, రాణి, కవిత, శైలజ, రమ్య, వాణి తదితరులున్నారు.

## నిరుపేద కుటుంబానికి సహాయం

గోదావరిఖని,ప్రభాతవార్త:



అమ్మపరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా కటుకూరి అద్వైత ప్రణవ్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని అమ్మమ్మ తాతయ్య చిట్టేటి సునీత శ్రీనివాస్ రెడ్డి, తల్లిదండ్రులు సుప్రియఆదర్శ్ రెడ్డిలు మల్లారపు పోషమల్లు అనే నిరుపేద కుటుంబానికి 25 కిలోల రైస్ బాగ్‌తోపాటు 2500 కిరాణ సామాగ్రిని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా అమ్మ పరివార్ నిర్వాహకులు నాగరాజు, కరణ్, అమ్మ పరివార్ దాత మీసాల సతీష్ కుమార్, విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు సమ్మె నోటీసులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



హెచ్‌పిసిఎల్, ఐఓసిఎల్ డిపో మేనేజర్లకు సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి సోమవారం సమ్మె నోటీసులు అందజేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా,రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న దేశ వ్యాప్త సమ్మె జరుగనుందని తెలిపారు. దేశవ్యాప్త సమ్మెలో ఆయిల్ సెక్టార్ కార్మికులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ చర్లపల్లి గ్రామానికి చెందిన దుమాల గంగారం కొడుకు దుమాల రాజేష్ ఆదివారం రాత్రి తిప్పన్న పెట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట మాజీ సర్పంచ్ లు దుమాల తిరుపతి మల్లారెడ్డి బాలముకుందం తదితరులు ఉన్నారు



## మహాన్యూస్ ఛానెల్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

### తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మహా న్యూస్ ఛానెల్ కార్యాలయంపై దాడి హేయమైన చర్యని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ఉండే పాత్రికేయులపై, పత్రికా, మీడియా కార్యాలయంపై దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిరచారు. మహాన్యూస్ కార్యాలయంలోని ఫర్నిచర్, కార్యాలయం వద్ద ఉన్న కార్లను ధ్వంసం చేయడం, అంతేకాకుండా కంప్యూటర్స్, సంస్థలో పని చేసే ఉద్యోగులను ఇష్టం వచ్చినట్లు కొట్టి ఛానల్ సిఎండి ఆచూకీ చెప్పాలని భయభ్రాంతులకు గురి చేసిన కిరాయి రౌడీ మూకలపై పోలీసు అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని అన్నారు.

## రామగుండం ఎమ్మెల్యేకు సిఐటియు నేతల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కార్మికుల సొంతిల్లు అమలుకై సిఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ రామగుండం ఎమ్మెల్యేకు సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి వినతి అందజేశారు. సింగరేణి యాజమాన్యంతో, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి కార్మికులకు సొంతిల్లు అమలు చేస్తే అటు కంపెనీకి గానీ, కార్మికులకు గానీ నయా పైసా ఖర్చు లేకుండా సొంతిల్లు అమలు చేయచ్చని, రామగుండంలో చేస్తున్న అభివృద్ధికి తోడుగా కార్మికునికి సొంతిల్లు అమలు అయితే సింగపూర్ సిటీ లెక్క మారే అవకాశం ఉందని తెలియజేశామని అన్నారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందించి ఇప్పటికే అసెంబ్లీలో కార్మికుల సొంతింటి పథకం అమలు కోసం మాట్లాడి పరిష్కారం దిశగా పనిచేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, జెల్ల గజేంద్ర, ఆసరి మహేష్, గుత్తికొండ గోపాల్, జంగాపల్లి మల్లేష్, పెద్దపల్లి శశికిరణ్, సందీప్ తదితరులున్నారు.

## వ్యాళ్ల హరీష్ రెడ్డికి ఘన స్వాగతం

గోదావరిఖని,ప్రభాతవార్త:



విహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, ఎన్‌ఆర్‌ఐ వ్యాళ్ల హరీష్ రెడ్డికి పలువురు బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అమెరికా నుంచి భారత్‌కు వచ్చిన సందర్భంగా హైదరాబాద్ శంషాబాద్ విమానశ్రయంలో ఆయనను ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా శాలువాలు కప్పి, పూలబొకేలు అందజేసి స్వాగతం పలికారు. ఆయనకు స్వాగతం పలికేందుకు రామగుండం నియోజకవర్గం నుంచి 50 వాహనాలలో తరలి వెళ్లారు. స్వాగతించిన వారిలో నాయకులు జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాస రావు, భాస్కర్ రెడ్డి, బూరుగు వంశీకృష్ణ, రామస్వామి, బోట్ల పోశం, పిడుగు శ్రీనివాస్, అతహారుద్దీన్, అబ్దుల్ గఫూర్, రంగు దుర్గాప్రసాద్, మాడిశెట్టి రవి, సురేష్, అనిల్ తదితరులున్నారు.

# పెరిగిన వరి ధాన్యం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

గతంలో కంటే ఈ సంవత్సరం యా సంగీలో 50వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి రావడం, 20 23 నుండి 20 25 సంవత్సరం వరకు ప్రభుత్వానికి ఒక 14 481 ఏసీకేలా ధాన్యం న్నీ అప్పగించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలులో ఎ లాంటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు రైస్ మిల్లు తరలింపు రైతుల వివరాలు నమోదు తో పాటు వెనువెంటనే రైతులకు ఖాతాల్లో డబ్బులు పడ్డాయి. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పౌరసరఫరాల ఆదేశాల మేరకు పౌరసరఫర అధికారి మరియు సిబ్బంది ఎప్పటికప్పుడునిరంతరంగా పర్యవేక్షి స్తూ ఎక్కడ అవినీతి అక్రమాలకు పాల్పడకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎంఆర్ పురోగతిమరియు ప్రజా పంపిణి వ్యవస్థని అలాగే ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం సవ్యంగా దానం కొనుగోలు , రైస్ మిల్లులకు ధాన్యం తరలింపు, సీఎంఆర్ ధాన్యం రైస్ మిల్లుల నుండి సేకరణ ప్రతి నెల సమావేశాలు పెట్టి ఎప్పటికప్పుడు ప్రభుత్వ దేశాలు అధికారులు అమలు చేస్తూ ధాన్యం సేకరణ కొనుగోలు రైస్ మిల్లుల నుండి సీఎంఆర్ సేకరణ చేయడం జరిగింది. జగిత్యాల జిల్లాలో 01.09.2024 వరకు ఖరిఫ్ 2023 24 !! రభి 202324 సీజన్లకు గాను 6437ఎ సి కే లు బకాయి ఉండగా దానికి గాను కలెక్టర్ పౌరసరఫాల, జిల్లా పౌరసరఫరా అధికారి మరియుక్షేత్రస్థాయి సిబ్బంది రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి మరియు ప్రతి మిల్లు వారిగాపర్యవేక్షి స్తూ నేటి వరకు ఖరిఫ్ 202324, రభి 202324, ఖరిఫ్ 202425 మరియు రభి 202425 సీజన్లకు గాను 14481 ఏసీకేలు లు ప్రభుత్వానికి చెల్లించారు అలాగే ఫిలిప్పిన్స్ దేశానికి 5శాతం బ్రోకెన్ 1000 మెట్రి టన్నులు చెల్లించుచు ఎఫ్సీఐ10 శాతం బ్రోకెన్ నాన్ ఎఫ్ ఆర్ కె కూడా చెల్లించడం జరిగింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని రైస్ మిల్లుల నిర్వహణ దారులను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా అన్ని రైస్‌మిల్లులకు సమానంగా ధాన్యము కేటాయింపులు చేయడం జరిగింది. అలాగే రబీ 202425 లోపరిధాన్య కొనుగోలు కేంద్రాల ద్వారా అధిక వరిధాన్యం దిగుబడి జరిగిన మరియు గతంలో కంటే50000 మెట్టు టన్నులు అదనంగా దిగుమతి వచ్చినను ప్రభుత్వం ఇతర జిల్లాలకు వరిధాన్యంకేటాయించకపోయినప్పటికి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జిల్లాలోని రైస్ మిల్లులకుకేటాయింపులు చేశారు. జిల్లాలో అకాల వర్షాల వలన రైతులకు ఎలాంటి ఇబ్బందికలగకుండా తడిసిన ధాన్యం కూడా త్వరతగతిన రైస్ మిల్లులకు తరలించి అట్టి ధాన్యానికి సంబంధించిడబ్బులను రైతులకు సకాలంలో చెల్లించారు. అలానే జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతిగింజ కొనుగోలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమమును అన్ని మండలాల నుండి ,మున్సిపాలిటీల నుండి వచ్చిన దరఖాస్తులను విచారణ చేశారు. జిల్లాలో మీసేవ ద్వారా వచ్చిన నూతన రేషన్ కార్డులను కార్యాలయ సిబ్బందితో దశల వారిగా విధులునిర్వహించి 23400 నూతన రేషన్ కార్డులను మరియు 46884 వ్యక్తులను రేషన్ కార్డులో నమోదుచేశారు. దీనితో పాటు ఎప్పటికప్పుడు మండలాల నుండి వచ్చిన దరఖాస్తులను అప్రూవల్‌చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యము లబ్దిదారులకు అందరికి చెందే విధంగా 592చౌకధరల దుకాణాల ద్వారా లబ్దిదారులకు ముందస్తుగా (జూన్, జూలై మరియు ఆగష్టు) (3) నెలలకుగాను సన్న బియ్యము పంపిణి లో బాగంగా 318000 రేషన్ కార్డుదారులకు గాను ఇప్పటి వరకు295000 రేషన్ కార్డుదారులకు 17500 మెట్టు టన్నులు(92 శాతం) సన్న బియ్యము పంపిణి చేశారుఅలానే కార్డుదారులు లబ్దిపొందిన సన్న బియ్యము అమ్మకాలు మరియు కొనుగోలు జరగకుండా వారినిఎప్పటికప్పుడు పత్రిక ప్రకటనల ద్వారా హెచ్చరించారు. జిల్లా పౌరసరఫరా అధికారి మరియు పౌరసరఫరా క్షేత్ర స్థాయి సిబ్బంది 01.09.2004 నుండి నేటివరకు అక్రమ రవాణా మరియు అక్రమ నిలువలు చేసినటువంటి (41) వ్యక్తులపై 64 కేసులు కేసులునమోదు చేసి 1149.00 క్వింటాళ్ల దొడ్డు బియ్యం మరియు 860.45 క్వింటాళ్ల సన్న బియ్యముస్వదిన పరుచుకున్నారు. జిల్లా కలెక్టర్, సత్య ప్రసాద్, జిల్లా పౌరసరఫరాల అధికారి పర్యవేక్షణలో జిల్లా, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల సంస్థ అధికారి, పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బంది తమ విధులను నిరంతరం నిర్వహిస్తూ రైతులకు ప్రజలకు ధాన్యం విక్రయాలలో సరఫరాలలో రేషన్ పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలవకుండా కృషి చేశారు.

## ఫిలిప్పీన్స్ దేశానికి I మెట్రిక్ టన్నుల బ్రోకెన్ రైస్ ఎగుమతి

**ఎస్. జితేందర్ రెడ్డిల్లా పౌర సరఫరాల అధికారి**



గతంలో కంటే ఈ సంవత్సరం యాసంగిలో జిల్లాలో 50వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి ఎక్కువగా వచ్చిందని అంతేకాకుండా 2023 నుండి 2025 సంవత్సరం వరకు 14,481 ఏసికెల ధాన్యం ప్రభుత్వానికి అప్పగింత, అలాగే ఫిలిప్పిన్స్ దేశానికి ఒక వెయ్యి మెట్రిక్ టన్నుల బ్రోకెన్ రైస్ ఎగుమతి చేయడం జరిగిందని, అలాగే నూతన రేషన్ కార్డులు అందజేయడం పాత కార్డుల లో పేర్లు నమోదు చేయడం మూడు నెలల రేషన్ పంపిణీ 91శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు అంతే కాకుండా జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా నిల్వ చేసిన 41 మందిపై 6 ఏ కేసులు నమోదు చేయడం జరిగిందని రేషన్ బియ్యం అక్రమ రవాణా నిలువ చేసి న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు

# అభివృద్ధి పనుల జాప్యంపై ఎమ్మెల్యే గంగుల ఆగ్రహం

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎక్కడ కూడా అభివృద్ధి పనులు జరిగిన దాఖలాలు లేవని బిఆర్ఎస్ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. ఎక్కడిక్కడ అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, పెండ్నిగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. 18 నెలలగా పనులు జరగడం లేదన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వానికి ఆరోసారి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సోమవారం కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ చాంబర్ లో కలిసి నగరపాలక సంస్థ పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై, మాజీ కార్పొరేటర్లతో కలసి మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వినతి పత్రం సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఎక్కడ లేని విధంగా తీగల వంతెన వద్ద వెలుగులు దివ్వేలు కనిపించేది, ప్రస్తుతం అక్కడ కాకుండా మరెక్కడా ఒక్క బుగ్గ వెలగడం లేదన్నారు. పలు హైలాండ్స్‌లో అంధాకారంగా మారాయన్నారు.. కరీంనగర్‌లో తాగునీరు అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. మున్సిపాలిటి అస్థవ్యస్థంగా మారిందన్నారు. కరీంనగర్ నగర ప్రజలను 24 గంటల పాటు మున్సిపల్ నల్లాల ద్వారా నీరు అందించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్‌లో బిఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలో మట్టి రోడ్డు లేకుండా అభివృద్ధి చేశామన్నారు. కేసీఆర్ పాలనలో కరీంనగర్ ముందే న్నడు లేని విధంగా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి జరిగిందన్నారు. అందమైన నగరంగా తీర్చిదిద్దిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికికే దక్కిందన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో అభివృద్ధి మరింత వెనక్కు వెల్లిందన్నారు. మాకు పోరాటం కొత్త కాదు లేని పక్షంలో బీఆర్ఎస్ అధ్వర్యంలో ఉద్యమం తప్పదన్నారు. కరీంనగర్‌లో గత కొంత కాలంగా డంపింగ్ యార్డు సమస్యతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవెల్ల రవీందర్ మృతదేహం

**ఇజ్రాయిల్ నుండి భారత్‌కు తరలింపు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఎయిర్వే బిల్ హెచ్ ఏ డబ్ల్యు బి నెం 60739456863, కేరియర్ 607 ఎతిహాద్ ఎయిర్ ద్వారా మొదటి విమానం 2025, జూలై 1 ఎతిహాద్ ఎయిర్ ఫ్లైట్ నెం. ఈ వై 594 టెల్ అవీవ్ 14:50 నుండి అబుదాబికి సాయంత్రం ఐదు గంటల వరకు రెండవ విమానం 2025 జూలై 1ఎతిహాద్ ఎయిర్ ఫ్లైట్ నెం ఈ వై 352అబుదాబి రాత్రి 9 గంటల 25 నిమిషాల నుండి హైదరాబాద్ తర్వాతి రోజు 2 జూలై తెల్లవారుజామున 02 గంటల 35 నిమిషాలకు చేరుకోనున్నది హైదరాబాద్ విమానాశ్రయంలో శవపేటికను అంబటి ధీరజ్ గౌడ్ముష్కం కాళీ కృష్ణఅందజేయనున్నారు హైదరాబాద్ విమానాశ్రయం నుంచి జగిత్యాల వరకు శవపేటిక రవాణా చేయడానికి తెలంగాణా ప్రభుత్వం ఉచిత అంబులెన్స్ సమకూర్చనున్నది అని మంద భీంరెడ్డి వైస్ చైర్మన్ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ తెలంగాణ ప్రభుత్వం తెలిపారు

## గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో ఎస్పీ గారు స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## నేరాలు-దారుణాలు

# సెల్ టవర్ ఎక్కి వ్యక్తి ఆత్మహత్య యత్నం

**పోలీసుల చొరవతో ప్రయత్నం విరమణ**

**ధర్మపురి, ప్రభాతవార్త:**



భార్యతో గొడవపడి, మద్యం సేవించి అదే మద్యం మత్తులో ఆత్మహత్యకు పాల్పడడం కోసం సెల్ టవర్ పైకి ఓ వ్యక్తి ఎక్కగా, పోలీసుల చొరవతో టవర్ పై నుండి దిగడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి పట్టణానికి చెందిన గడి పెల్లి గోపి స్థానికంగా ఓ టెంట్ హౌస్ లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తరచుగా భార్యతో గొడవ పడుతుండగా సోమవారం మద్యం సేవించి ఇంటికి వెళ్ళాడు. భార్య నర్సమ్మతో గొడవపడి ఆవేశంతో ఇంటి నుండి బయటకు వెళ్ళాడు. స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన సీఐ రాం నర్సింహారెడ్డి తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. వెంటనే ఫైర్ ఇంజన్ ను రప్పించి వైర్లెస్ మైక్ సెట్ ద్వారా గోపి తో మాట్లాడి నచ్చ చెప్పారు. అలాగే గోపి భార్య, కూతురుతో మైక్ ద్వారా మాట్లాడించి ఆత్మహత్య యత్నాన్ని విరమించుకునేలా చేయడంతో టవర్ పై నుండి దిగి వచ్చాడు. దాంతో గోపి భార్య, కూతురు తోపాటు కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. కిందికి దిగిన వెంటనే వైద్య పరీక్షల కోసం అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించారు. పోలీసుల చొరవతో గోపి ప్రాణాలతో బయటపడ్డాడని స్థానికులు చర్చించుకున్నారు.

# తిప్పన్నపేటలో రోడ్డు ప్రమాదం

**-బైక్ అదుపు తప్పి ఒకరి మృతి : ఇద్దరికి గాయాలు**

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల పట్టణానికి చెందిన దుమ్మల రాకేష్ తండ్రి పేరు చిన్న గంగారాం 24 సంవత్సరాలు తన స్నేహితులతో బండి పై వస్తున్న క్రమంలో 2025 జూన్ 29 ఆదివారం రోజున రాత్రి సమయంలో తిప్పన్నపేటలో రాజీవ్ చౌక్ వద్దకు రాగానే తన ముందు వెళ్తున్న ఒక ట్రావెల్స్ బస్సు డ్రైవర్ స్పీడ్ బ్రేకర్ల వద్ద సడన్ బ్రేక్ వేయడంతో రాకేష్ నడుపుతున్న బైకు అదుపు తప్పి బస్సు వెనకాల గుద్దుకోవడంతో రాకేష్ కు తలకు రక్త గాయాలయ్యాయి అదే బండిపై కూర్చున్న గడ్డం సుమన్ కార్తీక్ కు కూడా గాయాలయ్యాయి తర్వాత వారిని అంబులెన్స్ ద్వారా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా రాకేష్ చికిత్స పొందుతూ మరణించినాడు మృతుని భార్య దుమ్మల సోనీ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితంగా సంతోషంగా గడపాలి

**- ముత్తారం ఎంపిడిఓ సురేష్**

**- పదవీ విరమణ పొందిన ముత్తారం ఎంపిఓ గోవర్ధన్**

**ముత్తారం, ప్రభాతవార్త:**

ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితంగా సంతోషంగా గడపాలని ముత్తారం ఎంపిడిఓ సురేష్ అన్నారు. ముత్తారం ఎంపిఓ సుదాటి గోవర్ధన్ సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ముత్తారం ఎంపిడిఓ సురేష్‌తోపాటు మండల పరిషత్ ఉద్యోగులు గోవర్ధన్ దంపతులను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిఓగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఉద్యోగికి ఏదో ఒక రోజు పదవీ విరమణ తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ఎంపీ,ఎమ్మెల్యేచే ప్రారంభోత్సవాలు

**ములకలపల్లి, జూన్ 30 ప్రభాతవార్త :**

ములకలపల్లి మండలంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు సోమవారం విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. రూ.2.68కోట్లతో మండలంలోని ఆయా పంచాయతీల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, అంగన్వాడీ భవనాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

# కాంగ్రెస్ పార్టీ లో భారీగా చేరికలు

పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి బ్రదర్స్

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణ గంగంపేట 17వ వార్డు మాజీ కౌన్సిలర్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు సోగ్రాబి, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏఆర్ అక్బర్ ఆధ్వర్యంలో 17వ వార్డుకు చెందిన సుమారు 200 మంది యువకులు, మహిళలు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల సమక్షంలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన అల్లు తౌసెండ్ యూత్ టీం సభ్యులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని ప్రజల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి అర్హులైన లబ్ధిదారులకు ఒక్క రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేక పోయిందని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడమే



కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, జనరల్ నిధుల నుండి వార్డుల అభివృద్ధి కృషి చేస్తున్నామన్నారు. అవసరమైన చోట హై మాస్ లైట్ మంజూరు చేస్తున్నట్లు జువ్వాడి నర్సింగరావు ప్రకటించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన తన వద్దకు వచ్చిన సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కోరుట్ల వార్త



# పిరి లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి బ్రదర్స్

*... కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :*



మొహరం వేడుకల్లో భాగంగా సోమవారం కోరుట్ల పట్టణ అయిలాపూర్ దర్వాజా వద్ద భూమ్ సాయిలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీరి ల వద్ద కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు లు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఈకార్యక్రమంలో

# పదవి విరమణ పొందిన విజయ లక్ష్మీ కి పీఎస్ హెచ్ఎం అసోసియేషన్ సన్మానం

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :*



మండలంలోని ఐలాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్నమనేని విజయ లక్ష్మి ఉద్యోగ విరమణ చేసుకుంటున్న సందర్భంగా ప్రాథమిక పాఠశాల, పి యస్ హెచ్ ఎం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు .అసోసియేషన్ మండల అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఉపాధ్యాయుల పదోన్నతుల్లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పదివేల పోస్టులు మంజూరు చేసి నియామకం చేపట్టాలన్నారు. తరగతికి ఒక టీచర్, అటెండర్ , జూనియర్ అసిస్టెంట్ లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షులు చింతా సురేష్ ,నునావత్ రాజు, రావికంటి పవన్ కుమార్,మధుసూదన్ రావు, అజయ్ కుమార్, జీవన్ రెడ్డి, నల్ల ప్రభాకర్, మీరా బాయి, రమా దేవి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు నలంద హై స్కూల్ విద్యార్థిని ఎంపిక

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :*

కోరుట్ల పట్టణంలోని నలంద హై స్కూల్ సీబీఎస్సీ విద్యార్థిని రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటి అజయ్ తెలిపారు. నలంద హైస్కూల్లో చదువుతున్నటువంటి జుర్రు ఆకృతి అండర్ 12 ఇయర్స్ 60 మీటర్స్ రన్నింగ్ లో రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్



సాధించడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ యాజ మాన్యం డైరెక్టర్స్ ప్రిన్సిపాల్ నాగేంద్ర మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు ఆటలు కూడా అవసరమని, ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరి అన్నారు.రాష్ట్రస్థాయిలో మెడల్సాధించిన ఆకృతిని రాష్ట్రస్థాయిలో కూడా మరెన్నో పథకాలు సాధించాలని అభినందించారు.

# బదిలీపై వెళ్లిన కోర్ట్ సూపరింటెండెంట్ మంజులకు సన్మానం

*కోరుట్ల, ప్రభాతవార్త :*



కోరుట్ల కోర్టులో సూపరింటెండెంట్గా సేవలందించిన మంజుల కు సాధారణ బదిలీలో భాగంగా ॥ ఏడీజే కోర్ట్, జగిత్యాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భాన్ని కోరుట్ల బార్ అసోసియేషన్ తరఫున సూపరింటెండెంట్ మంజుల ను బార్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, ఖజానాదారు చింతకింది ప్రేమ్, క్రీడల కార్యదర్శి సుతారి నవీన్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చాప వందన, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాసాభక్తుల రాజ శేఖర్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం

*మేడిపల్లి, ప్రభాతవార్త :*



మండలంలోని వల్లంపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహ శీల్దార్ మునిందర్, స్పెషల్ ఆఫీసర్ జి. ఆనంద్ కుమార్ లు పౌర హక్కుల దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. ఎస్ సి వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి. ప్రవీణ్, హెడ్ కానిస్టేబుల్ ఇలియాజ్, ఎస్. సి వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్, కార్యదర్శి ప్రవీణ్, సాయిని గంగారెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# మండల పద్మశాలి సంఘం కన్వీనర్ గా సుదర్శన్

*కోరుట్ల, ప్రభాతవార్త :*



కోరుట్ల మండల పద్మశాలి సంఘ కన్వీనర్ గా మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన అంబల్ల సుదర్శన్ నియమిస్తూ పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర శ్రీనివాస్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రుద్రా శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలను కలుపుకొని మండల పద్మశాలి సంఘాన్ని బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్, శ్రీనివాస్, సుధాకర్, రాజేశం, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

# గడి పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణి...

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :*




కోరుట్ల పట్టణంలోని కల్లూర్ రోడ్డు చెందిన ప్రాథమిక పాఠశాల ఎస్సారెస్పీ క్యాంప్ గడి ప్రభుత్వ పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు రాత పుస్తకాలు, ఇతర విద్యా సామాగ్రి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ అధ్యక్షులు సుర్గి శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, చింటూ, రవితేజ ,సాయి ప్రశాంత్,సునీల్, ఉపాధ్యాయులు పూర్ణ చందర్, సురేఖ, సురేందర్, ధన లక్ష్మి ్ర, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకాపర్తి పాల సంఘం నూతన డైరెక్టర్ల ఎన్నిక

*చిట్యాల రూరల్, జూన్ 30, ప్రభాతవార్త :*

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘంలో ఖాళీ అయిన రెండు డైరెక్టర్ స్థానాలకు సోమవారం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఆయా స్థానాలకు డైరెక్టర్లుగా గుండెబోయిన చంద్రయ్య, దాసరి లింగయ్య లు ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఛైర్మన్, డైరెక్టర్లను ఆపార్టీ నాయకులు, సంఘం సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల కేంద్రం చైర్మన్ దాసరి సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల సుందర్ యాదవ్, మెట్టు వెంకటేశం యాదవ్, వలిగొండ సోమయ్య, మెట్టు నరసింహ, వలిగొండ సత్యనారాయణ, గంధం రాజ్ కుమార్, మిద్దె ఎల్లమ్మ, రుద్రారపు శంకరయ్య, ఆవుల పెద్దులు, ఈరమళ్ల లచ్చయ్య, బొమ్మగోని సత్తయ్య, పొలిమేర లింగయ్య, ఆడెపు యాదయ్య, పొలిమేర పరమేష్, మెట్టు రమేష్, బూడిద ముత్తయ్య, ముక్కాముల యాదయ్య, శేఖర్, అన్నెపు కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టి త్వరగా పూర్తి చేయనని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 35వ వార్డు లో 13 లక్షలతో సీసీ రోడ్డు,డ్రైనేజీ స్లాబ్ నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ భజన మందిరం ఏర్పాటుకు నిధులు మంజూరు చేయటం జరిగింది .ప్రజలు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి.తడి పొడి చెత్త వేరు చేయాల్సి అవసరం ఉంది.డంపింగ్ యార్డు తో డబల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులు ఇబ్బంది పడరాదు.పట్టణ ప్రజలు ఆలోచన చేయాలి.ప్రజల సహకారం ఉండాలిఅందరి భాగస్వామ్యం తోనే పట్టణం అభివృద్ధి... రామాలయం అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తా..జగిత్యాల పట్టణానికి ఏడాది కాలంలో 50 కోట్ల పనులు పూర్తి అయ్యాయి.. జగిత్యాల పట్టణానికి 50 కోట్లు మంజూరు అయ్యాయి.. జగిత్యాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి



శ్రీనివాస్,అడువల లక్ష్మణ్,బాలే శంకర్,బొలుసాని పద్మావతి శ్రీనివాస్, సిరీసిల్ల శ్రీనివాస్,టివి సత్యం,ఉమాభారతి,టివి సూర్యం, ఎ ఓ శ్రీనివాస్, ఈ ఇ శ్రీనివాస్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌లు,పట్టణ నాయకులు,మున్సిపల్ సిబ్బంది,తదితరులు, పాల్గొన్నారు.

# ఉద్యోగంలో చేసిన అధికారుల సేవలు స్ఫూర్తివంతం

## ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఎస్.ఐ మన్మధ రావు, ఏ.ఎస్.ఐ ఖాజా నజముద్దీన్ ల ను శాలువా, పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన ఎస్పీ అశోక్ కుమార్ జగిత్యాల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని



అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి నారు.అనంతరం పదవి విరమణ పొందిన ఎస్.ఐ మన్మధ రావు ,ఏ.ఎస్.ఐ లు ఖాజా నజముద్దీన్ గార్లను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సైదులు, ఆర్ ఎస్ ఐ రమేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన డి.ఆర్.డి.ఏ కార్యాలయ ఎపిఓ

## - వీడ్కోలు పలికిన జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా గ్రామీణభివృద్ధి జిల్లా కార్యాలయం లో ఎపిఓ బాధ్యతలు నిర్వహించి సోమవారం నాడు పదవీ విరామణ పొందిన బాలయ్య కి జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ఆదికారి రఘువరణ్ శాలువా జ్ఞాపీకలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డి ఆర్డి ఓ రఘువరన్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన జీవితంలో తప్పనిసరిగా విరమణ అనేది తప్పనిసరి అని బాలయ్య తన విధి నిర్వహణ చక్కగా నిర్వహించినరాని ఇక తన శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని అన్నారు. తర్వాత బాలయ్య దంపతులను సిబ్బంది కుటుంబ సభ్యులు స్నేహితులు శాలువాలు జ్ఞాపీకలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమం లో సెర్ప్ ఎపిడీ సునీత జిల్లా డి ఆర్ డి ఏ, సెర్ప్ ఈజీయస్ అధికారులు సిబ్బంది కరీంనగర్ సిరిసిల్లా కి చెందిన సహా ఉద్యోగులు జిల్లా ఎపియం ల యూనియన్ అధ్యక్షులు కోల. చక్రవర్తి, సి. సి. ల యూనియన్ అధ్యక్షులు మెట్టు. దాస్, యం. ఎస్. సి. సి ల జిల్లా అధ్యక్షురాలు బాలే. మరియా, పలువురు డి.పి.యం. లు.ఎపియం లు, సి. సి. లు, సెర్ప్, ఈజీయస్ సిబ్బంది, ఇతర శాఖ సిబ్బంది, జిల్లా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే

సారంగాపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలో రైతు వేదికలో మండలానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 12 లక్షల 48 వేల రూపాయల విలువగల చెక్కులను,31 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 31 లక్షల రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు సోమవారం జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ పంపిణి చేసారు అనంతరంఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా పథకం లో భాగంగా 9 రోజులో 9 వేల కోట్ల రూపాయలు మంజూరు చేశారు అన్న అన్నారుప్రతి గ్రామంలో అర్హులైన ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తాం అని అన్నారుఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మహిళ సంఘాల ద్వారా 1 లక్ష రుణం మంజూరు చేస్తామని అన్నారుదేశంలో ఎక్కడాలేని విధంగా ఉచిత బస్సు,గృహ జ్యోతి పతకాలు అమలు చేస్తున్నామన్నారు.పెంబట్ల బీరయ్య గుడి కి సిజిఎఫ్ నిధులు 12 లక్షలు మంజూరు అయ్యాయి అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ నరసింహ రెడ్డి,వైస్ చైర్మన్ బాపిరాజు,రాజేందర్ రెడ్డి,సురేందర్, సుధాకర్ రావు, తహసీల్దార్ వాహిదోద్దీన్, ఎంపీడీవో గంగాధర్, అధికారులు,మాజీ సర్పంచులు,ఎంపిటిసి లు, నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## వాకర్ సభ్యులు ప్రమాణ స్వీకారం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ శ్రీ స్వామి వివేకానంద మినీ స్టేడియంలో సోమవారం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమనికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథి గా పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను శాలువాతో సత్కరించారు.,అనంతరం సంజయ్ కుమార్ మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి అనుకూలంగా ప్రతి వ్యక్తి కి నడక తో పాటు ఎక్సెసైజు మరియు యోగ తప్పనిసరి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ స్టేడియం నడక కొరకు ప్రత్యేక ట్రాక్ ఏర్పాటు చేసి స్టేడియం గ్యాలరీ పైన రేకుల షెడ్డు నిర్మించమన్నారు.ఓపెన్ జిమ్ పురుషులకు, మహిళలకు వేర్వేరుగా ఏర్పాటు చేశామన్నారు ఈ స్టేడియం కు అభివృద్ధి కి అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో వివేకానంద మినీ స్టేడియం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల వెంకన్న ,ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోడేటి లచ్చయ్య, సహాయ కార్యదర్శి మహేందర్ రావు, కోశాధికారి ఆనంతుల విటలయ్య డైరెక్టర్లు తోగిటి శ్రీనివాస్, బుర్ర చంద్రశేఖర్, చికోటి శ్రీనివాస్, చోటపెల్లి నారాయణ, జోగ మల్లేశం,ముస్కె శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సంత గౌతమ్ రెడ్డి, న్యాయవాది బండ భాస్కర్ రెడ్డి, బండ శంకర్,ఆడువాల లక్ష్మణ్,టీవీ సూర్యం,సిపెల్లి రవీందర్, గంప ప్రసాద్, బాల శేఖర్, యాళ్ల సురేందర్ రెడ్డి,లక్ష్మారెడ్డి , ధరూర్ క్యాంప్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర రావు,తదితరులుపాల్గొన్నారు.

# సేమ్స్ ఒలంపియాడ్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో జగిత్యాల విద్యార్థికి ప్రథమ స్థానం




## -విద్యార్థి గౌతమ్ కుమార్‌ను అభినందించిన ప్రిన్సిపాల్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సేమ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పోటీల్లో జగిత్యాలకు చెందిన విద్యార్థి పిట్ట గౌతం కుమార్ సైన్స్ విభాగంలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు సాధించడం పట్ల మానస ఎక్సలెన్స్ ప్రిన్సిపల్ బోయినపల్లి రజిత అభినందించారు. మానస ఎక్సెన్స్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడంతో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫౌండేషన్ నిర్వాహకుల చేతుల మీదుగా విద్యార్థిని మెమొంటోతో పాటు,గోల్డ్ మెడల్ అందించి శాలువాతో సత్కరించి అభినందించారు. కాగా విద్యార్థి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం పట్ల జగిత్యాల అర్బన్ మండలంలోని మోతే గ్రామానికి చెందిన తాజా, మాజీ ప్రజాప్రతినిధులతో పాటు ఆయా కుల సంఘాల నాయకులు విద్యార్థి గౌతమ్ కుమార్ ను అభినందించారు.

# చిన్న వర్షాలకే చిద్రమవుతున్న రోడ్లు

ఎండపల్లి ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లోని రోడ్లు మరమ్మతులకు గురవు తున్నాయి. చిన్న వర్షాలకే పలు గ్రామాల్లోని రోడ్లు అధ్వానస్థితికి చేరాయి. పలుచోట్ల గుంతల మయంగా మారి ప్రమాదాలు చోటు చేసుకుం టున్నాయి.దీంతో ఆయా రోడ్ల పై ప్రయాణించే ద్విచక్ర వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో పలు గ్రామాల్లో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. రోడ్లపై గుంతలు పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. గ్రామాల్లో అయితే అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తు న్నాయి. గ్రామాల్లో అంతర్గత రోడ్ల పరిస్థితి మరి అధ్వాన్నంగా తయారయ్యింది గ్రామస్థులు వాపోతున్నారు. మండల కేంద్రంతో పాటు ప్రధాన రహదారిపై భారీ గుంతలు పడి వర్షపు నీరుతో నిండి చెరువును తలపిస్తోంది. అలాగే గుల్లకోట లోని ప్రయాణ ప్రాంగణం , వడకాపురం తిరుపతి ఇంటిముందు సిసి రోడ్డుపై నీరు నిలిచి వచ్చిపోయే వాహనదారులకు ఇబ్బందికరంగా మారడంతో పాటు ఇంటి యజమానులు కూడా దుర్గంధ వాసన వెదజల్లుతుంది,అలాగే ముదిరాజ్ కాలనీ పద్మశాలి వాడ, కొత్తరోడికి వెళ్లే దారిలో ఎస్సారెస్పీ కాలువ సమీపంలో కొన్నిచోట్ల డ్రైనేజీ వ్యవస్థ ఉన్న చిత్తడిగా మారి నీళ్లు భారీగా నిలిచి చెత్తాచెదారంతో మురికి కూపంగా మారి దోమల ఉత్పత్తికి ఆవాసాలుగా మారుతున్నాయి, విష జ్వరాలు ప్రభలే అవకాశం కూడా లేకపోలేదు, పలు గ్రామాల్లో రోడ్ల పరిస్థితి ఇలాగే ఉన్నా అధికారులు కనీసం కన్నెత్తి చూడకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, జనావాసాల మధ్య నీరు చేరి ఎలాంటి వ్యాధులు ప్రభలకముందే సమస్య పరిష్కారం కొరకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారువర్షాకాలం దృష్ట్యా అధికారులు తక్షణమే రోడ్లు మరమ్మతులు పూర్తి చేయాలనీ గ్రామస్థులు కోరుతున్నారు.

# కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే

సారంగాపూర్ ప్రభాతవార్త:






మండల కేంద్రంలో రైతు వేదికలో మండలానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 12 లక్షల 48 వేల రూపాయల విలువగల చెక్కులను,31 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ ్మ పథకం ద్వారా మంజూరైన 31 లక్షల రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు సోమవారం జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ పంపిణి చేసారు అనంతరంఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా పథకం లో భాగంగా 9 రోజులో 9 వేల కోట్ల రూపాయలు మంజూరు చేశారు అన్న అన్నారుప్రతి గ్రామంలో అర్హులైన ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తాం అని అన్నారుఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మహిళ సంఘాల ద్వారా 1 లక్ష రుణం మంజూరు చేస్తామని అన్నారుదేశంలో ఎక్కడాలేని విధంగా ఉచిత బస్సు,గృహ జ్యోతి పతకాలు అమలు చేస్తున్నామన్నారు.పెంబట్ల బీరయ్య గుడి కి దిబినీ నిధులు 12 లక్షలు మంజూరు అయ్యాయి అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ నరసింహ రెడ్డి,వైస్ చైర్మన్ బాపిరాజు,రాజేందర్ రెడ్డి,సురేందర్,సుధాకర్ రావు, తహసీల్దార్ వాహిదోద్దీన్, ఎంపీడీవో గంగాధర్,అధికారులు,మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు, నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి

**- ఉద్యోగంలో చేసిన సేవలు స్థిర స్థాయిగా గుర్తింపు**

**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరని ఉద్యోగంలో చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తింపు ఉంటాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.నీటి పారుదల శాఖ ధర్మపురి విభాగం నెంబర్ 4 ఈఈ కుంట నారాయణ రెడ్డి పదవీవిరమణ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా కేంద్రంలో వి కె బి ఫంక్షన్ హాల్ లో హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అలాగే మాజీ ఇంచార్జి జిల్లా వైద్యాధికారి డా.యం డి. సమీయోదీన్ పదవి విరమణ కార్యక్రమానికి అర్ కే కన్వెన్షన్ కి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఉద్యోగ విరమణ తర్వాత వారి జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యలతో ఉండాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.ప్రమోద్,ఇరిగేషన్ ఇంచార్జీ ఈ ఈ చక్రూ నాయక్,డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డా.శ్రీనివాస్,డా.జైపాల్, కేడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,నారపాక రమేష్,వైద్యఅధికారులు,ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## శిథిలావస్థలో గల పాఠశాల కూల్చివేత పనులు ప్రారంభం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలో అతి పురాతన,శిథిలావస్థలో గల ప్రభుత్వ పాఠశాల కూల్చివేత పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,ఆర్డీవో శ్రీనివాస్ ల ఆదేశాల మేరకు సోమవారం ప్రారంభించినట్లు మున్సిపల్ కమిషనర్ తోగిటి మోహన్ సోమవారం తెలిపారు.కాగా నూతన ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బిఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ ద్వారా నిధులు మంజూరు చేయించిన సంగతి విదితమే.కూల్చివేత పనులు తొందరలోనే పూర్తి చేయడం జరుగుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్,ఎంఈఓ మేకల చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధు చందర్,సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ నాయకునికి విజయ్ ఆజాద్ పరామర్శ

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండలంలోని వేంపల్లి వెంకట్రావు పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిలువేరి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంకు గురి అవ్వగా.. టీపీసీసీ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ సోమవారం గ్రామానికి వెళ్లి,అతని ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని పరామర్శించారు.వీరి వెంట సీనియర్ న్యాయవాది సురభి అశోక్ ,బీసీ సెల్ జిల్లా నాయకులు బోయిని హన్మాండ్లు,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కటకం చంద్రశేఖర్,తదితరులు ఉన్నారు.

## ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పదు

గోదావరిఖని ఆర్టీసీ డీఎం నాగభూషణం

గోదావరిఖని, ప్రభాతవార్త;

ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పదని గోదావరిఖని ఆర్టీసీ డీఎం నాగభూషణం అన్నారు. సుధీర్ఘ కాలం గోదావరిఖని ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా సేవలందించి పదవి విరమణ చేసిన కేతిరెడ్డి బాల్‌రెడ్డికి డీఎంతోపాటు కార్మిక సంఘం నేతలు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. 19 ఏళ్ల పాటు క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవ వీరమణ పొందడం అభినందనీయమన్నారు.ప్రతీ ఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరారు. అనంతరం వివిధ డిపార్ట్‌మెంట్ల అధికారులు, కుటుంబసభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీర్ సంధ్యారాణి, ఆర్టీసీ ట్రాఫిక్ సీఐ గీతాకృష్ణ, హెడ్‌క్లర్క్ శంకరయ్య, యూనియన్ నాయకులు డీకే స్వామి, జేఆర్ రెడ్డి, ఆలీబాబా, పద్మావతి, ఇందిరా తదితరులున్నారు.



# సిరిసిల్ల వార్త

## ప్రజావాణి లో 157 దరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త

ప్రజావాణిలో వచ్చే అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి వాటిని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కారమయ్యేలా చూడాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు . పెండింగ్ దరఖాస్తుల వివరాలను తెలియజేయాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించే విధంగా



చూడాలన్నారు. ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ బాధితుల నుండి 157 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు స్వీకరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త




సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ గా పూర్తి బాధ్యతలు ఖదీర్ పాషా నిర్వహించారు. కమిషనర్ కు బాధ్యతలను అందజేశారు. అనంతరం మున్సిపల్ అధికారులు సిబ్బంది కమిషనర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ బి గితే మహేష్ అన్నారు . జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు జిల్లా ఎస్పీ బి గితే మహేష్ స్వీకరించారు . ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు



మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## మొదటి శ్రేణి విద్యార్థులకు విశ్రాంత ఉద్యోగి ప్రోత్సాహకం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలంలోని రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు, సెస్ ప్రతినిధి కట్ట నర్సింహా రెడ్డిసోమవారం ప్రోత్సాహకాన్ని అందించారు. 2025 సంవత్సరములో అధిక మార్కులు సాధించిన వంతడుపుల గ్రామానికి చెందిన యామ ధీరజ, చింతకింది శ్రావ్య, వల్లంపట్ల కు చెందిన ముద్దాల రజితకు ఒక్కొక్కరికి 1116 నగదుతో పాటు ఆంగ్ల నిఘంటువు ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ప్రోత్సాహకం అన్నారు. ప్రతిభ గల విద్యార్థులకు ప్రతి యేటా అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లేబర్ కార్డు ద్వారా క్లెయిమ్ కోసం కలెక్టర్ కు విన్నపం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

లేబర్ కార్డు ద్వారా వచ్చే డబ్బులు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ కు సోమవారం వంతడుపుల గ్రామస్తుడు విన్నవించుకున్నాడు. వివరాల ప్రకారం మండలములోని వంతడుపుల గ్రామానికి చెందిన దుర్ముట్ల కనకయ్య తన కుటుంబ సభ్యుల పేరున లేబర్ కార్డు పొందారు. అయితే తన పెద్ద కూతురు వివాహమైంది.మొదటి కాన్పు లో కుమారుడు జన్మించినట్లు కనకయ్య పేర్కొన్నారు. కాని ప్రభుత్వ పథకం లేబర్ కార్డు ద్వారా వచ్చే డబ్బులు ఇప్పటి వరకు క్లయిమ్ కాలేదని ఆరోపించారు. గత ఐదు నెలల నుండి లేబర్ కార్యాలయం చుట్టూ తిరిగిన ఫలితం లేక కలెక్టర్ ను ఆశ్రయించినట్లు తెలిపారు. ఇప్పటికైనా డబ్బులు ఇప్పించేలా చూడాలని అధికారులను కనకయ్య కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



వర్షా కాలం ఆరంభమైన దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత పేర్కొన్నారు.ఇల్లంత కుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో హాస్పిటల్ లో ఉన్న సెలైన్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,టాబ్లెట్ల నిలువలపై మందులను పరిశీలించారు.సరిపడా మందులు నిల్వ ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ గ్రామాల్లో సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అంజలి, సహిమ, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ ఏకగ్రీవనికి తొమ్మిది గుంటల భూమి అప్పులపాలై గల్ఫ్ దేశానికి వెళ్లిన సర్పంచ్

,వీర్నపల్లి ప్రభాత వార్త



మండలంలోని శాంతినగర్ తండాను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం జనాభా ప్రతిపదికన తండాలను గ్రామ పంచాయితీ లుగా ఏర్పాటు చేయడంతో ఇందులో భాగంగానే శాంతినగర్ గ్రామనికి మొదటి సర్పంచ్ గా కమటం మల్లేశం ఎన్నికయ్యారు అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఏకగ్రీవం ఐన సర్పంచ్ లకు భారీ నజరణాలు ఇస్తామని చెప్పడంతో ఆర్థికంగా ఉండి రాజకీయాలపై మక్కువతో సర్పంచ్ పదవి కోసం గ్రామాలకు భూములు, లక్షల్లో డబ్బులు ఒప్పుకోవడం జరిగిందాని సమాచారం కానీ గత ప్రభుత్వంలో నూతన సర్పంచ్ లకు ఏమి ఇవ్వలేదు కదా అప్పుల పాలు చేసిందని మాజీ సర్పంచ్ లు ధర్నాలు చేస్తు అధికారులకు వినతిపత్రలు సైతం ఇవ్వడం జరిగింది ప్రస్తుతం వివరాల్లోకి వెళితే శాంతినగర్ గ్రామనికి మొదటి సర్పంచ్ కమటం మల్లేశంను సర్పంచ్ గా ఏకగ్రీవం చేయడంతో గ్రామానికి 9 గుంటల తన సొంతం భూమి రాసిఇవ్వడం జరిగింది ఇట్టి భూమిలో గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కూడా జరిగి పరిపాలన జరుగుతోంది కానీ ఇట్టి భూమికి హద్దులు ఏర్పాటు చేయక పోవడంతో సమస్య మొదలయింది గ్రామానికి రాసి ఇచ్చిన కాగితం ఎవ్వరి వద్ద ఉన్నదో తెలియడం లేదాని, గ్రామపంచాయతీ భవనానికి ప్రహరి గోడ నిర్మాణం కొరకు ప్రభుత్వం నుండి 21 లక్షల రూపాయల మంజూరి ప్రొసీడింగ్ ఉన్న ప్రహరి గోడ నిర్మాణానికి ఆటంకం ఏర్పడుతోంది,ఉపసర్పంచ్ గ్రామానికి కట్టవలసిన 2 లక్షల రూపాయల నుండి లక్ష రూపాయలు మాత్రమే కట్టడంతో సర్పంచ్ కూడా 9 గుంటల భూమి నుండి 5 గుంటల భూమి మాత్రమే ఇస్తానని అంటున్నారని గ్రామస్తుల ద్వారా తెలిసిన సమాచారం తొమ్మిది గుంటల భూమికి హద్దులు నిర్ణయించి ప్రహరి గోడ నిర్మాణం చేపట్టాలని అప్పటి సర్పంచ్ రాసి ఇచ్చిన ఒప్పంద పత్రం ఇచ్చి గ్రామానికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

## వీర్నపల్లి మద్దిమల్ల కంచర్ల గ్రామాల రైతులు కలెక్టరేట్ ముట్టడి

వీర్నపల్లి ప్రభాత వార్త:



వీర్నపల్లి మండలానికిచెందిన రైతులు సోమవారం రోజు జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేసిన వీర్నపల్లి మద్దిమల్ల కంచర్ల గ్రామాలలో 9 వ ప్యాకేజీ పైప్ లైన్ లో పట్టాలు కోల్పోయిన రైతులకు ఆన్లైన్లో తమ పట్టాలు, యధావిధిగా ఉండాలని కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాకు బాధిత రైతులు అందరు వెళ్లడం జరిగింది ఇట్టి ధర్నాతో రైతుల భూముల వివరాలను ఆన్లైన్లో చేర్పిన రెవిన్యూ అధికారులు,ప్రభుత్వం ఇస్తున్న రైతు భరోసా డబ్బులు కూడా రైతుల ఖాతాల్లో జమ చేయాలనీ డిమాండ్ చేయడం జరిగింది ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి 9 వ ప్యాకేజి బాధిత రైతుల రైతుభరోసా డబ్బుల సమస్య పరిష్కారిస్తామన్న కలెక్టర్ ధర్నా ముగించిన బాధిత రైతులు ప్రజా సంఘల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్, జలపెల్లి మనోజ్ కుమార్, భాజపా మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు రైతులు ఉన్నారు

## ఈ నెల 5 న మండల యాదవ సంఘం ఎన్నికలు.

.తంగళ్ళపల్లి,ప్రభాత వార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని యాదవ సంఘం మండల అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో మండల యాదవ సంఘం కార్యాలయంలో సమావేశం జరిగింది.గత మండల యాదవ సంఘం పాలకవర్గం గడవు ముగిసినందున నూతన యాదవ సంఘం కమిటీ ఎన్నిక కోసం ఈ సమావేశంలో యాదవ సంఘం నాయకులు తీర్మానం చేయడం జరిగింది.ఈ సందర్బంగా యాదవ సంఘం మండల అధ్యక్షుడు గోగు మల్లేశం మాట్లాడుతూ తేదీ 0272025 బుధవారం రోజున యాదవ సంఘం అధ్యక్ష పదవి కి పోటీ చేసే వారి నామినేషన్ల కార్యక్రమం,తేదీ 0372025 గురువారం రోజున నామినేషన్ లు విత్ డ్రా,తేదీ 5 7 2025 శుక్రవారం రోజున మండల యాదవ సంఘం ఎన్నికలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.ఈ మండల యాదవ సంఘం ఎన్నికల్లో మండల యాదవ సంఘం కులస్తులు,సంఘ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్,మండల నాయకులు బండి దేవేందర్ యాదవ్,ఆత్మకూరి చంటి యాదవ్,మోతే మహేష్ యాదవ్,చేన్నవేణి తిరుపతి యాదవ్,దొంతుల చంద్రం,గోగు శ్రీనివాస్ యాదవ్,అరకుటి మహేష్ యాదవ్,కొత్తపల్లి శ్రీనివాస్,జంగం శ్రీనివాస్,జక్కుల కొమురయ్య,గంధం సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# బిఆర్ఎస్ బాటలోనే పయనిస్తోన్న కాంగ్రెస్

-గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

-ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంత వరకు పోరాడుతాం


-మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి



పెద్దపల్లి, ప్రభాతవార్త:
గత బిఆర్ఎస్ బాటలోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పయనిస్తోందని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణా ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగిన శాంతి దీక్షకు సోమవారం గుజ్జుల మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అదిగో, ఇదిగో అంటూ పదేళ్ళు కాలం వెళ్ళదీసిన బీఆర్ఎస్ ఉద్యమకారులను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఉద్యమకారుల ఉసురు తగలడంవల్లే తెలంగాణాలో అధికారం పోయిందని విమర్శించారు. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదేవిధంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఉద్యమకారుల త్యాగాల పునాదులమీద ఏర్పడ్డ తెలంగాణాలో కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడ్డదని అన్నారు. గత ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంత వరకు వారి పక్షాన పోరాడుతామని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట బిజెపి నాయకులు పల్లె సదానందం, పర్స సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాసరావు, బెజ్జంకి దిలీప్ కుమార్, ఎండి ఫహీం, జ్యోతి, కొండల్ తదితరులు ఉన్నారు.

# వసువు బోర్డు ఏర్పాటు చేయబడటం హర్షించదగ్గ విషయం

- పసుపు క్వింటాలు మద్దతు ధర రూ.15,000 నుండి రూ.20,000 ప్రకటించాలి
- మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
ఉత్తర తెలంగాణ రైతుల ఉద్యమ ఫలితంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంగా కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయబడటం హర్షించదగ్గ విషయం అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్న పసుపు రైతుల ఆకాంక్ష పసుపు బోర్డు ఏర్పాటుతో నేరవేరబడుతుందనే విశ్వాసం కలుగుతుందన్నారు ఉత్తర తెలంగాణలో పసుపు పంట సాగుకు అనుకూలమైన వాతావరణం ఉండడంతో వేలాదిమంది రైతులు పసుపు పంట సాగు చేస్తున్నప్పటికీ పసుపు పంటకు మద్దతు ధర కల్పించబడకపోవటంతో గిట్టుబాటు కావడం లేదని పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా నాణ్యతా ప్రమాణాలు పెంపొందింపబడి గిట్టుబాటు ధర పొందే అవకాశముంటుందని వేలాది మంది రైతులు ఉద్యమించగా ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయడంతో దశాబ్దాల నాటి పసుపు రైతుల ఆకాంక్ష నెరవేరుతుందనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నానన్నారు ఒకప్పుడు పసుపు పంట సాగు చేసిన రైతుల ఇళ్లలో సిరులు కురిసేవి క్వింటాల్ పసుపు విక్రయిస్తే తులం బంగారం వచ్చేది ప్రస్తుతం బంగారం ధర ఆకాశానికి అంటుతూ తులానికి 10 గ్రాములు దాదాపు రూ.1లక్ష కు పెరిగిపోగా పసుపు ధర మాత్రం కేవలం రూ.10,000లకే పరిమితమవుతున్నా, మద్దతు ధర కల్పించబడకపోవటంతో పసుపు పండించే రైతుల్లో నిరాశ నిస్పృహలు చోటుచేసుకుంటు టున్నావని కావున ఇట్టి పసుపు బోర్డు తో పసుపు నాణ్యత పెంపొందించడంతోపాటు పసుపు రైతుల పెట్టుబడి వ్యయాలను పరిగణలోకి తీసుకొని తగు ప్రత్యేకమైన రాయితీలు కల్పిస్తూ పసుపు క్వింటాల్కు కనీస మద్దతు ధర రూ.15,000 నుండి రూ.20,000 కల్పించబడేవిధంగా కేంద్ర ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాలి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు

# గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అన్నారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో ఎస్పీ గారు స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు

# చినుకు పడితే చెరువే

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:
జగిత్యాల పట్టణంలోని పలు వార్డుల్లో చినుకు పడితే చాలు రోడ్లు చిత్తడిగా మారుతుండగా, జగిత్యాల పట్టణంలోని తహసిల్ చౌరస్తా వద్ద గల సిటీ మెన్ టైలర్ ఎదుట చినుకు పడితే చాలు రోడ్డుపై వరద నీరు నిలిచిపోవడంతో చెరువును తలపిస్తోంది. చిరు జల్లులకే పట్టణంలోని నడిరోడ్డులో గల చౌరస్తా వద్ద వరద నీరు నిలిచి చెరువును తలపిస్తున్నప్పటికీ పాలకులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం కురిసిన వర్షానికి వరద నీరు రోడ్డుపై నిలిచి ఉండడం వల్ల వరద నీరు అటువైపు వెళ్లే క్రమంలో ఇతరుల వాహనాలతో నీరు పాదచారులపై పడడంతో అందరు ఇబ్బంది పడ్డారు.వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని తహసిల్ చౌరస్తా వద్ద డ్రైనేజీ, వరద నీరు నిలువకుండా నేరుగా డ్రైనేజ్ కు వెళ్లేలా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల నియోజకవర్గానికి 10 మంది లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 4 లక్షల 50 వేల రూపాయల విలువగల చెక్కులను సోమవారం లబ్దిదారులకు జగిత్యాల క్యాంప్ కార్యాలయం లో పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్

# జగిత్యాల శివ వీధి ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా మెహందీ ఉత్సవ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
ప్రకృతి ఒడిలో లభించేటువంటి మైదాకు అలంకరించడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని మరియు అందానికి శోభ తీసుకువస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక శివ వీధిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో సంబరంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ మెహందీ ఉత్సవ్ ప్రారంభోత్సవానికి ఆత్మీయ అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాఢ మాసంలో మైదాకుకు ప్రత్యేకత ఉన్నదని చాలామంది ఈ మాసంలో మైదాకు పెట్టుకోవడానికి ఆసక్తి చూపడమే కాకుండా మైదాకు ద్వారా కలిగే అటువంటి లాభాలను ఇతరులు తెలియపరచడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. ప్రకృతి ఒడిలో లభిస్తున్నటువంటి మైదాకు ద్వారా కేవలం అందం తీసుకురావడమే కాకుండా శారీరకంగా ఎదురవుతున్నటువంటి పలు సమస్యలకు ఔషధం అని పలు శాస్త్రాల ద్వారా తెలుస్తుంది అని చెప్పారు. ముఖ్యంగా పలు శుభకార్యాలకు అలంకరించినటువంటి మెహందీ సాధారణ రోజుల్లో సైతం వ్యక్తిగత శోభకు సైతం ఈ మైదాకును అలంకారంగా పెట్టుకుంటారని చెప్పారు. ఉత్సవాలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు మెహంది ఆధారిత నాటికలు ఆలోచింప చేయడమే కాకుండా ఆసక్తిని దింపాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# జగిత్యాలలో కంప్యూటర్ డిజెన్ చేస్తున్న పెద్దపులి వేష దారుడు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని నటరాజ్ దియేటర్ సమీపంలో గల తేజ ఫ్లెక్స్,గిఫ్ట్ కార్నర్ లో మోహర్రం సందర్భంగా పులి వేషాదారుడు గ్రాఫిక్ సెంటర్ లోకి వెళ్లి కంప్యూటర్ ముందు కూర్చొని డిజెన్ చేస్తూ కూర్చున్నాడు ఇలా చేయడాన్ని చూసి ఆ ప్రాంత ప్రజలు విచ్చేసి వింతగా చూసి వెళుతున్నారు.

# విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం లోషెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యం లో అదనపు కలెక్టర్ బీఎస్ లత అధ్యక్షతఎస్సీ ఎస్టీ యాక్ట్ అమలు పై పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్,జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్,, రఘు చందర్,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,మానిటరింగ్ కమిటీ సభ్యులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆఫీస్ సబార్డినేట్ కు సన్మానం

జగిత్యాల్ టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ కార్యాలయము యందు ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేస్తున్నటువంటి బాలగంగు సోమవారం ఉద్యోగ పదవి విరమణ పొందారు పశు వైద్య శాఖలో గత 42 సంవత్సరాలుగా అంకిత భావంతో పనిచేస్తూ విశిష్ట సేవలు అందించినందుకు ఆమె సొంత ఇంటిలో జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో కందుకూరి పూర్ణచందర్ ఘనంగా శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పోరుమళ్ళ వెటర్నరీ అసిస్టెంట్ గరిగంటి రవి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# అందరికీ పిఎం బీమా చేయించాలి : కలెక్టర్ పమేలా సత్పతి

◊సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించాలి

◊మహిళా సంఘాల సభ్యులను ఓపెన్ స్కూల్ లో చేర్పించాలి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



పీఎంజెజెబివై, ఎస్.బి.వై,ఏ.పీ.వై వంటి బ్యాంకు ఖాతాదారుల బీమా పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి అందరికీ బీమా చేయించాలని కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకర్లను, జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులు, బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతి తక్కువ ప్రీమియంతో రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉన్న పీఎం బీమా యోజన పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. 17 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు అర్హత ఉన్న ఈ ప్రీమియం వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే కుటుంబ సభ్యులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో బ్యాంకర్ల సహకారంతో ఇంటర్ విద్యా శాఖ అధికారులు విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించాలన్నారు. ఆన్లైన్ బెట్టింగ్,మాదకద్రవ్యాలవినియోగం,సైబర్‌నేరాలు వంటి వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు. వారందరూ పీఎం జేజేబివై బీమా చేసేలా చూడాలన్నారు.ప్రధానమంత్రి సూరజ్ ఘర్ ముక్త్ బిజిలీ యోజన కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లాలో ఒక రెవిన్యూ గ్రామాన్ని సోలార్ మోడల్ విలేజ్ గా ఎంపిక చేయనున్నారని తెలిపారు. ఎంపికైన గ్రామానికి కోటి రూపాయల నిధులు కేటాయించి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు.ఐదువేలకు పైగా జనాభా ఉన్న గ్రామాల్లోప్రతిఇంటికి,ప్రతి ప్రభుత్వ కార్యాల యానికి సోలార్ ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహిం చాలని సూచించారు.స్వయం సహాయక సంఘా ల్లోని మహిళలందరూ పదవ తరగతి,ఇంటర్ ఓపెన్ స్కూల్లో చేరేలా ప్రోత్సహించాలని అన్నారు ఎంపీడీవోలు, ఎంపీఓలు ప్రత్యేక చొరవ తీసుకొని వీలైనంత ఎక్కువ మందిని ఓపెన్ స్కూల్లో చేర్పించాలన్నారు. అదేవిధంగా ఎక్కువమంది ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేయాలని తెలిపారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం ప్రకారం ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. పది మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్న ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు, పరిశ్రమల్లో తప్పనిసరిగా ఈ కమిటీలను ఏర్పాటు చేసి నివేదిక సమర్పించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. భూ భారతి లో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి అర్జీదారు లందరికీ నోటీసులు జారీ చేసి పరిష్కరించాలని తహసిల్దార్లను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ పీడిని ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సి పల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు,ఆర్డిఓలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.




## గాంధీభవన్ ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో సుడా చైర్మన్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



ప్రజాపాలనలో భాగంగా ప్రతిరోజు ఇద్దరు కార్పొరేషన్ చైర్మన్లు గాంధీభవన్ లో కూర్చోని దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల ప్రకారం గాంధీ భవన్ నుండి గత ఇరవైరోజుల క్రితం షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని అందులో భాగంగా సోమవారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.అనంతరం మీడియా మాట్లాడుతూ ముప్పై వరకు వివిధ సమస్యలతో వచ్చిన దరఖాస్తులు స్వీకరించి అక్కడికక్కడే కొన్ని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగిందన్నారు.మిగితా దరఖాస్తులు సంభందిత శాఖలకు పరిష్కారానికి పంపడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమం ఒకవైపు కొనసాగుతూనే ప్రజల యొక్క వివిధ సమస్యలపై నాయకులు ఎక్కడికక్కడ పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

## క్రీడా పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు పట్టుదలతో జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో రాణించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో కొత్తగా బాక్సింగ్ శిక్షణను సోమవారం నుండి ప్రారంభించారు.కలెక్టర్ పమేలా సత్పతి ఈ కార్యక్రమానికి హాజరై క్రీడాకారులకు హెడ్ గేర్, గ్లౌసెస్ అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు అన్ని రకాల క్రీడల్లో రాణించి మిగతా విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కావాలన్నారు. ఇదివరకు ఉన్న క్రీడలతో పాటు కొత్తగా బాక్సింగ్ శిక్షణ ప్రారంభించామని, పదిమంది విద్యార్థిని విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని అన్నారు. ఇందుకోసం మరిన్ని సదుపాయాలు, సౌకర్యాలు సమకూరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివైఎస్ ఓ శ్రీనివాస్ గౌడ్,గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు, కరీంనగర్ బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మడిపల్లి ఖాళీచరణ్, ఉమ్మడి కరీంనగర్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి కొత్తకొండ సంపత్ కుమార్, అధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా కరీంనగర్ బాక్సింగ్ బాధ్యుడు జి.మురళి పాల్గొన్నారు.

## ఫిజికల్ అండ్ మెంటల్ డెవలప్మెంట్ అంశంపై అవగాహన

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



సహజ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ లో ఎనిమిది నుండి 12వ తరగతి వరకు చదివే విద్యార్థిని విద్యార్థులకు ఫిజికల్ అండ్ మెంటల్ డెవలప్మెంట్ ఇన్ అడాల్సెంట్ ఏజ్ అను అంశంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ తెలిపారు. కార్యక్రమం ముఖ్య అతిథులు శైలజ మాట్లాడుతూ విద్యార్థినిలలో ఏర్పడే శారీరక మానసిక అభివృద్ధిని గూర్చి వివరిస్తూ మెన్సురేషన్ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలను తెలుపుతూ, పరిశుభ్రత, ఆహార నియమాలను గూర్చి వివరించారు. 300 మంది విద్యార్థినిలకు శానిటరీ ప్యాడ్స్ సహజ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా అందించడం జరిగింది. కార్యక్రమంలో టి సాయి, విజయలక్ష్మి విద్యార్థులకు లైఫ్ స్కిల్స్, టైం మేనేజ్మెంట్ లక్ష్యాలను నిర్ధారించుకోవడం , మనీ మేనేజ్మెంట్, మొబైల్ వాడకం వల్ల ఏర్పడే దుష్పరిణామాలు మొదలైన అంశాల పట్ల అవగాహన కలిగించారు. దేశం పట్ల బాధ్యతను కలిగి ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా రూపొందాలని ఈ సందర్భంగా విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ కౌమార దశలో ఏర్పడే శారీరక,మానసిక ఒత్తిడీలకు లోను కాకుండా యోగా, మెడిటేషన్ చేయాలని తెలిపారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సుమలత సరిత , శైలజ,ఝాన్సీ రాణి సయ్యద్ ఇర్షాద్ అలీ, కొండల్ రెడ్డి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి మండలం లో సినిమా షూటింగ్ ప్రారంభం

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



శోభనక్రియేషన్ పతాకంపై రూపు దిద్దుకుంటున్న పూనకాల లోడింగ్ సినిమా ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ తో పాటు చిగురు మామిడి మండలం సుందరగిరి, నవా బుపేట,కోహెడ మండలంలో రామ చంద్రపూర్,బెజ్జంకి మండలంలో ని గాగిలాపూర్ గ్రామాల్లో గత మూడు రోజులుగా పూనకాల లోడింగ్ చిత్రం షూటింగ్ సన్నివేశాలను శరగవేగంగా జరుపుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆగస్టు 22వ తేదీ మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ పూనకాల లోడింగ్ సినిమా లోని పాటలను ఆడియో ద్వారా విడుదల చేయనున్నట్లు పూనకాల లోడింగ్ సినిమా దర్శకులు బివి అంజన్న ప్రసాద్ సోమవారం రోజున పాత్రికేయులకు తెలియజేశారు. తారాగణం ఆకుల రాజు, సుద్దాల చంద్రయ్య, సీతామహాలక్ష్మి, గూడూరు శ్రీనివాస్, హర్షవర్ధన్, బొలుమల్ల రాజమౌళి, సుంకే సుధాకర్, బేబీ వేదశ్రీ, శ్రీ శాన్వి తదితరులు నటిస్తున్నారు. షూటింగ్ చిత్రీకరణ సన్నివేశంలో నిర్మాత సుద్దాల చంద్రయ్య, సహ నిర్మాతలు గూడూరి శ్రీనివాస్, రచన దర్శకత్వం బి వి అంజనీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

**హరితహారం చెట్లను కొట్టిన వ్యక్తికి వెయ్యి జరిమాన**

**పంచాయితీ కార్యదర్శి స్వప్న**

**గురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం లోని చిన్న ముల్కనూర్, పీచుపల్లి గ్రామాల మధ్య రోడ్డుకు ఇరువైపుల గత కొన్ని నెలల కిందట మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నాటిన మొక్కలు కాస్త చెట్లుగా ఎదిగిన తర్వాత అనుమతి లేకుండా, అకారణంగా, అక్రమంగా నరికి వేసిన అంశం పై "యథేచ్ఛగా హరితహారం చెట్లు హరింపు " అనే శీర్షికన వార్త దిన పత్రిక లో వచ్చిన కథనానికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి స్వప్న సదరు చెట్లను నరికి వేసిన వ్యక్తికి వెంటనే గ్రామ పంచాయతీ నోటీస్ జరీ చేసిన అనంతరం ప్రభుత్వంచే నాటించిన చెట్లను ఆ వ్యక్తి నరికి వేసిన కారణం చేత వెయ్యి రూపాయల జరిమాన విధించినట్లు కార్యదర్శి తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నాటిన మొక్కలు, చెట్లను ఎవరైనా నరికి వేసినా, కాల్చి వేసినా జరిమానతో బాటుగా చట్ట పరమైన చర్యలు కూడా తప్పవని అంటున్నారు. ప్రభుత్వ ఆస్థులను, ప్రకృతి సంపద ను కాపాడవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని పంచాయతీ కార్యదర్శి అంటున్నారు .

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**సింగరేణి జెఎసి సంఘాల నాయకులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలని సింగరేణి జెఎసి సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ఎస్.నర్సింహారెడ్డి,తుమ్మల రాజారెడ్డి, మాదాసు రాంమూర్తి,కే.విశ్వనాథ్‌లు కార్మికులను కోరారు.సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని వారు ఆరోపించారు.ముఖ్యంగా దేశంలో బ్రిటీష్ వారి పాలనలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి అమలు చేయాలని చూస్తుందని వారు విమర్శించారు.44 కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని, నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణిలో కూడా జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని వారు కార్మిక వర్గాన్ని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ సంఘాల నాయకులు కే.స్వామి, పి.ధర్మపురి, మెండె శ్రీనివాస్, పర్లపెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

-- రూరల్ సిఐ

వీణవంక, ప్రభాత వార్త:



ప్రతి ఉద్యోగికి బదిలీ, పదవి విరమణ తప్పనిసరని జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ, స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి లు అన్నారు. సోమవారం వీణవంక స్టేషన్ లో గత కొలంగా ఏఎస్ఐ గా విధులు నిర్వహించిన రవి, అదే విధంగా కోర్టు హెడ్ కానిస్టేబుల్ విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ లకు స్థానిక స్టేషన్ లో పదవి విరమణ సన్మాన సభ జరుగగా ముఖ్య అతిథిగా హాజరైన సిఐ లక్ష్మి నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతితో పాటు సిబ్బంది వారికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో వారు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చారి, హెడ్ కానిస్టేబుల్ అశోక్, జిన్నారపు రవి, పోలీసులు రఘుపతి రెడ్డి, ప్రణయ్, వినీత్, దినేష్ తో పాటు హోంగార్డ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ ద్వారా బాధితులకు సెల్ ఫోన్ ల అందజేత

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



సోమవారం హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ పోలీస్ స్టేషన్ లో సెల్ ఫోన్ లను పోగొట్టుకున్న బాధితులకు అందజేశారు. ఇటీవల తరచుగా సెల్ ఫోన్లు పోతున్నాయని ప్రజల నుండి ఫిర్యాదులు వస్తుండడంతో టౌన్ సిఐ కరుణాకర్ ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పోయిన ఫోన్లను రికవరీ చేయడానికి గాను పోలీసులతో ఒక ప్రత్యేక టీమును ఏర్పాటు చేశారు. వీరు నూతన టెక్నాలజీ సిఈఐఆర్ ద్వారా ఫోన్ లను ట్రేస్ చేసి రికవరీ చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం లక్ష రూపాయలు విలువ చేసే ఐదు మొబైల్ ఫోన్ లను రికవరీ చేయడంతో సిఐ కరుణాకర్ సెల్ ఫోన్ లు పోగొట్టుకున్న వారిని స్టేషన్ కు పిలిపించి ఫోన్లను అందజేశారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్స్ పొందిన వారు సంతోషం వ్యక్తం చేస్తూ సిఐ కరుణాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ కరుణాకర్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే తమకు తెలియజేయాలని, నూతన టెక్నాలజీ ద్వారా వాటిని రికవరీ చేయడం జరుగుతుందని అన్నారు.

## గొల్ల కురుమల సమస్యల పరిష్కారం కోసం మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**కమలాపూర్, ప్రభాత వార్త:** జూలై 4న కాజీపేటలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా మహాసభ జరగనుంది. ఈ సందర్భంగా కమలాపూర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కాల్వ కుమారస్వామి, ఎల్లబోయిన రవీందర్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకం దారులు అనేక సమస్యలతో పోరాడుతున్నారని, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక సంఘం గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘమని తెలిపారు. గొల్ల కురుమలు భారీ సంఖ్యలో హాజరై మహాసభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కాల్వ సమ్మయ్య, కాల్వ పర్వతాలు, మొరి లింగయ్య, మారం రమేష్, ఎర్రగొల్ల రవి, అట్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## జడ్పిహెచ్ఎస్ గూడూరు హెడ్ మాస్టర్ పదవి విరమణ సత్కారం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలోని జడ్పిహెచ్ఎస్ గూడూరు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న సందెల సత్యనారాయణ పదవి విరమణ సందర్భంగా ఆయనకు సన్మానం చేసి ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమం ఎల్. సంధ్యారాణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా సందెల సత్యనారాయణ సేవలను గుర్తు చేసుకుంటూ వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ప్రముఖులు, బంధువులు, ఇతర ఉపాధ్యాయులు,



విద్యార్థులు, గ్రామ పెద్దలు ఉన్నారు. వారందరూ సందెల సత్యనారాయణ కి ఘనంగా సన్మానం చేసి, వారి పదవి విరమణ జీవితంలో సుఖ సంతోషాలను ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సందెల సత్యనారాయణ కి అందించిన ప్రశంసాపత్రాలు, బహుమతులు వారి సేవలకు గుర్తింపుగా నిలిచాయి. పదవి విరమణ అనంతరం కూడా వారు సమాజానికి సేవ చేయాలని కోరుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలంలోని మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ (టియుఎఫ్) రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శాంతియుత దీక్ష చేపట్టడం జరిగింది. ఈ దీక్షలో ఉద్యమకారులు పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేశారు. ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్, ఉద్యమకారులుగా గుర్తింపు కార్డులు అందించే హామీలను ఇచ్చిందని, కానీ ఇప్పటికీ ఆ హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. తక్షణమే ఈ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమకారుల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి తుమ్మ శోభన్, ఉద్యమ నాయకులు నకిర్త ఓదెలు, ఎండి. సలీం, వల్లంపట్ల నర్సయ్య, ముప్పు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు అచ్చె మురళి సేవలు మరవలేనివి

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ఇల్లందకుంట మండల అధ్యక్షులు అచ్చె మురళి ఉద్యోగ విరమణ సభలో మురళి సేవలను పలువురు ఉపాధ్యాయులు కొనియాడుతూ, ఆయన సేవలు మరవలేనివని, ఆయన ప్రతి ఉపాధ్యాయుడికి ఆదర్శమన్నారు. సోమవారం మురళి ఉద్యోగ విరమణ సన్మానోత్సవంలో పిఆర్టియుఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అయిలేని కరుణాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా విద్యారంగానికి ఎనలేని సేవలు చేసారని, సంఘ బాధ్యులుగా మండల శాఖ అధ్యక్షులుగా వ్యవహరిస్తూ, ఉపాధ్యాయ లోకానికి విశేష సేవలు అందించారని ఆయన కొనియాడారు. ఉద్యోగ విమరణ అనంతర శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశించారు. ఆయన సేవలు ఉపాధ్యాయులు ఎన్నడు మరవలేరని, ఆయన సలహాలు, సూచనలు ఎల్లప్పుడూ అవసరమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అసోసియేషన్ అధ్యక్షులు పాకాల ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిప్పని వెంకట్రాజం, జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులు పంజాల కృష్ణమూర్తి, మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొక్కుల కేదారీశ్వర్, యాలం రమణారెడ్డి లతో పాటు పలువురు మురళి ఉద్యోగ విరమణ సన్మానోత్సవంలో పాల్గొన్నారు.




## రూరల్ సిఐ లక్ష్మి నారాయణ కు కాంగ్రెస్ నేతల సన్మానం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా సోమవారం జమ్మికుంట రూరల్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మి నారాయణను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఇప్పటి వరకు జమ్మికుంట రూరల్ సిఐగా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్ ను శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు. రెండు సంవత్సరాలు సంపూర్ణంగా ఎటువంటి ఆటంకాలు లేకుండా విధులు నిర్వహించిన సిఐ కిషోర్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, సుంకరి రమేష్, జిల్లెల్ల తిరుపతి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, డాన్ రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణ, వనపర్తి రెడ్డి, అమర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో వైద్య శిబిరం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:




వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో డాక్టర్ మహోన్నత పటేల్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 23 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని బాలురకు డాక్టర్ మహోన్నత పటేల్ వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, మెదడువాపు, టైఫాయిడ్, జాండిస్ వంటి వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. బయటి తిను బండారాల జోలికి వెళ్ళవద్దని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హేమలత, డాక్టర్ మహోన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జే. రామ్ సింగ్, డాక్టర్ శ్రీధరచారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రజిత, ఆశా కార్యకర్త రహిమా సుల్తానా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పాఠశాలలో 10 సూత్రాలు పాటించాలి : జిల్లాకలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రతి పాఠశాలలో 10 సూత్రాలు పాటించాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్ లతో విద్యపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎఫ్ఆర్ఎస్ వేయాలని, హెడ్మాస్టర్‌లు, టీచర్స్ సెలవులు రీజనబుల్‌గా ఉండాలని, ఎండిఎం ప్రతిరోజూ పర్యవేక్షించాలని, ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ నిర్వహించాలని, హైస్కూల్ లో ఎల్ఐపి నిర్వహించాలని సూచించారు. ప్రస్తుత సంవత్సరం నిర్దేశించుకున్న లక్ష్యాలు తప్పనిసరిగా చేరుకోవాల్సి



ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని, సమయపాలన పాటించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు కనీస విద్యాప్రమాణాలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని, కనీసం 90 శాతం విద్యార్థులకు చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ అర్థం కావాలని అన్నారు. ప్రభుత్వ సర్క్యులర్ ప్రకారం పాఠశాలలో 10 శాతం కంటే ఎక్కువ ఉపాధ్యాయులు ఒకే రోజు సెలవు తీసుకోకుండా చూడాలని అన్నారు. ఉపాధ్యాయుల హాజరు పక్కాగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యాసంవత్సరం ప్రారంభంలోనే లక్ష్యాలను నిర్దేశించుకోని వాటి సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే వర్షాకాలం నేపథ్యంలో ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. వచ్చేది వర్షాకాలం కావున మధ్యాహ్న భోజనం నాణ్యతలో పరిశుభ్రంగా ఉండేలా, వండే వంటలు క్వాలిటీగా ఉండాలని, పాఠశాలలో పిచ్చి మొక్కలు ఉంటే వెంటనే తొలగించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, పీఎం షేక్, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదు : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘన సన్మానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



ప్రతీ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్అధికారులు ఎస్ఐ కె. వెంకటేశ్వర్‌రావు, ఎన్. చంద్రశేఖర్, ఎం. అంజయ్య ఆర్ఐలను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతోపాటు, వారికి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయం లో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొవడంతోపాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తుతరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతోపాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోతవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్‌డిసిపి సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఎఓ శ్రీనివాస్, సిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ సతీష్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, వామనమూర్తి, శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగంతోపాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జూలై14న ఆర్టిజన్ కార్మికుల సమ్మె బాట

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జూలై 14న ఆర్జిన్ కార్మికులు సమ్మె బాట పట్టనున్నారని టివిఎసి జెఎసి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్ తెలిపారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ విద్యుత్ సంస్థలో 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని, ప్రభుత్వం, యాజమాన్యం తమతో చర్చలు జరిపి ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే జూలై 14న ఉదయం 6గంటల నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవుల మహేష్, కొంకటి శ్రీనివాస్, జి. కిరణ్ కుమార్, బి. శ్రీనివాస్, శ్యాం, అంజద్, కృష్ణ, శ్రీనివాస్, మధూకర్ రెడ్డి, మహేందర్, సాజిద్ పాషా, శ్రీను, మధు తదితరులున్నారు.

# జూలై 8 లోపు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ కోసం జూలై 8 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఆపై చదివి అర్థాంతరంగా చదువు మానేసిన నిరుద్యోగ యువతుల కోసం కలెక్టర్ ఆదేశాల మేరకు ఫ్యాషన్ డ్కిజెనింగ్ కోర్స్ నిర్వహిస్తున్నామని, ఎన్టిపిసి జ్యోతి నగర్ లోని విక్టరీ ఇన్నిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డ్కిజెన్ నందు ఆరు నెలల పాటు కోర్సు ఉంటుందని, దీనికి శిక్షణ ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుందని కలెక్టర్ తెలిపారు. శిక్షణార్థులు తప్పకుండా ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ నందు అడ్మిషన్ పొందాలని, అడ్మిషన్ పరీక్ష ఫీజు అభ్యర్థుల స్వయంగా చెల్లించాలని, ఆసక్తిగల అభ్యర్థులు జూలై 8లోగా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ 114 నందు దరఖాస్తు సమర్పించాలని, జిల్లా వెబ్ సైట్ నందు దరఖాస్తు ఫారం అందుబాటులో ఉంటుందని జిల్లా సంక్షేమ అధికారి ఆప్ ప్రకటనలో పేర్కొన్నారు.

# జూలై 9న జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త:



జూలై 9న జరిగే సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జూలై 9న జరిగే సమ్మె విజయవంతంకై గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ, ఏఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు జి. రాములు, టిఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు ఏడుకొండలు, టిఎస్‌యుఎస్ నాయకులు పోగుల శేఖర్ మాట్లాడారు. నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, బొగ్గు గనులను అమ్మకాలను నిలిపి చేయాలని, కొత్త గనులకు అనుమతి ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అసంఘటిత కార్మికులకు నెలకు కనీసం వేతనం 30 వేలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టబద్ధ హక్కులు సౌకర్యాలను అమలు చేయాలని తదితర డిమాండ్లతో జ్కులై 9న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికులు దేశవ్యాప్త సమ్మెలో భాగస్వాములు కావాలని కార్మికవర్గ ఐక్యతను చాటాలని అన్ని విభాగాల కార్మికులను కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఈ. నరేష్, ఐ. రాజేశం, ఎస్. రవీందర్, రాజన్న, జి. మల్లేశం, రాజనర్సి, పి. మొండయ్య, రాయపోశం, ఎస్. ప్రసాద్, ఫయాజ్, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్తా చాటుదాం

కార్యకర్తలకు గుజ్జుల పిలుపు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్తా చాటుదామని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకడుగు వేస్తుందని గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు ఇచ్చిన హామీలకు ఏం చెప్పాలో అర్థం కాక దాటవేస్తుందని అన్నారు. 11 ఏళ్ల మోడీ పాలనలో దేశంలో అనేక అభివృద్ధి జరిగిందని మిగతా దేశాలన్నీ భారతదేశ వైపు చూస్తున్నాయన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపిహవా కొన సాగుతుందని పెద్దపల్లి సుల్తానాబాద్ మున్సిపల్ లలో అన్ని వార్డులలో బిజెపి పోటీ చేసి మున్సిపాట్లను కైవసం చేసుకుంటుందని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ మాదిరిగా కుటుంబ రాజకీయ నేపథ్యం బిజెపికి లేదని ఒక సామాన్య కార్యకర్త దేశ ప్రధాని అయ్యారని అన్నారు. కార్యక్రమంలో గుర్రాల మల్లేశం, కర్రే సంజీవరెడ్డి, కడారి అశోక్ రావు, మిట్టపల్లి ప్రవీణ్, సొదరి మహేందర్, నాగరాజు, కామని రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ 2లో 130 శాతం బొగ్గు ఉత్పత్తి

జిఎం బి. వెంకటయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2లో జూన్ మాసానికి 5,50,000 టన్నులకు గాను 7,16,380 టన్నులతో 130శాతం బొగ్గు ఉత్పత్తి జరిగినట్లు జిఎం బి. వెంకటయ్య తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ఓబీ వెలికితీతలో 48,50,000 క్యుబిక్ మీటర్ల గాను 49,62,870 క్యూబిక్ మీటర్లతో 102శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి బొగ్గు ఉత్పతి లక్ష్యాలలో 13,07,400 టన్నులకు గాను 19,21,637 టన్నులతో 147శాతం, ఓబీ వెలికితీతలో 1,58,50,000 క్యుబిక్ మీటర్లగాను 1,62,99,558 క్యూబిక్ మీటర్లతో 103శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని వివరించారు. అలాగే జూన్ మాసంలో ఓసిపి3 సిహెచ్‌పి నుండి 7,49,261 టన్నులు, ఈ ఆర్థిక సంవత్సరంలో 25,09,929 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని రాబోయే వర్షాకాలంలో వర్షాలను దృష్టిలో పెట్టుకొని 2025-26 ఆర్థిక సంవత్సరంలో ముందుగానే ఉత్పత్తి లక్ష్యాలు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఓటు జిఎం ఎం. రాముడు, ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, అఫిషియేటింగ్ ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి పి. అరవింద్ రావ్, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డిజిఎం ఏరియా వర్క్ షాప్ రాంరెడ్డి తదితరులున్నారు.

# తేలుకుంట లో పౌరహక్కుల దినోత్సవం

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. అంటరానితనం, కుల వివక్షత, దేవాలయాల్లోకి రానికపోవడం లాంటి సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మల్లికార్జున్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తారు రోడ్డు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ కు వినతి

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల బైపాస్ రోడ్డు నుండి పెగడపల్లి వరకు ఏడాదిన్నర క్రితం చేపట్టిన తారు రోడ్డు నిర్మాణం పనులు పూర్తి కాకపోవడంతో మల్యాల గ్రామానికి చెందిన కిలోమీటర్ పొడుగున ఉన్న రోడ్డు అస్తవ్యస్తంగా తయారై రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని, దీనివలన ఈ ప్రాంత ఇండ్లలోకి దుమ్ము దూళి రాళ్లు ఎగిసిపడడమే కాకుండా, ఈ రోడ్డుపై ప్రయాణం ప్రమాదకరంగా మారిందని అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణ పనులను



వెంటనే చేపట్టి ప్రజల సమస్యలను తొలగించాలని మల్యాల కు చెందిన పలువురు జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు, కార్యక్రమంలో జనగం శ్రీనివాస్ , గడ్డం రాజేశ్ ,మిట్టపల్లి దశరథం, కట్కూరి అరుణ్, గాజుల జయరాం, అల్లూరి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సర్వే చేసి అర్హులైన ప్రజలకు పట్టాలను పంపిణీ చేయాలని సిపిఎం వినతి

చిట్యాల, జూన్ 30, ప్రభాతవార్త

మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో పేదల ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమికి సర్వే చేసి, హద్దులు నిర్ణయించి పట్టాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు. చిట్యాల మండల రెవెన్యూ తహశీల్దార్ కృష్ణా నాయక్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. చిన్న కాపర్తి గ్రామంలో పదిహేను ఎకరాల పైగా భూమిని ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసి ఏండ్లు గడుస్తున్నా పట్టాలు పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న భూమిని ఇతరులు కబ్జాలకు గురి చేస్తున్నారని, వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమికి సర్వేయర్ ద్వారా సర్వే చేసి హద్దులు నిర్ణయించి, పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య, మామిళ్ళ చిన్న వెంకటయ్య, గుర్జ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశానికి తిరిగి వచ్చిన రేగట్టెకు ఘన స్వాగతం పలికిన నాయకులు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 30** ఇటీవలి లండన్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని సోమవారం స్వదేశానికి తిరిగి వచ్చిన నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రేగట్టె మల్లికార్జున్ రెడ్డికి శంషాబాద్ జాతీయ విమానాశ్రయం వద్ద ఘన స్వాగతం లభించింది.ఆయన రాకతో పార్టీలో కొత్త ఉత్సాహం నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ పునర్వ్యవస్థీకరణ దిశగా కీలక పాత్ర పోషిస్తున్న మల్లికార్జున్ రెడ్డి నేతృత్వం పార్టీకి బలాన్ని ఇస్తోందని నాయకులు అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర రాజకీయాల్లో ఆయన అనుభవం, ముందుచూపు పార్టీకి మేలు చేస్తుందని వారు పేర్కొన్నారు.విమానాశ్రయం వద్ద మల్లికార్జున్ రెడ్డిని పలువురు పార్టీ నాయకులు,అభిమానులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకుని శాలువాలు, జెండాలతో శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలి

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**నల్లగొండ ప్రభాతవార్త జూన్ 30 :** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం మొత్తం 122 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 67, రెవెన్యూ శాఖకు 55 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఎప్పటిలాగే ఎక్కువ ఫిర్యాదులు వ్యక్తిగత విషయాలకు సంబంధించి, భూములకు సంబంధించి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబంధించి ఉన్నాయి.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని, ప్రజావాణి ఫిర్యాదుల తో పాటు, ముఖ్యమంత్రి ఫిర్యాదులు, తదితర వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతా రామారావు, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## ఏడాది కాలంలో వ్యాపారంలో డిసిసిబి బ్యాంకు అగ్రస్థానం

రూ.598.16 కోట్లకు పెంపు ..

బ్యాంకు మొత్తం వ్యాపారం రూ.2940.29 కోట్లు చేరువ ..

డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

**నల్లగొండ ప్రభాత వార్త, జూన్ 30 :** వ్యాపారంలో డిసిసిబి బ్యాంకు ఏడాదికాలంలో అగ్రస్థానంలో నిలిచినట్లు డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ పాలక వర్గాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. చైర్మన్ గా ఏడాదికాలం పూర్తయిన సందర్భంగా బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన వార్షికోత్సవం జరుపుకొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో బ్యాంక్ వ్యాపారము గతంలో ఎన్నడు లేని విధంగా ఒక సంవత్సరంలో రూ.598. 16 కోట్లకు పెంచుకోవడంతో పాటు బ్యాంకు మొత్తం వ్యాపారం రూ.2940.29 కోట్లు చేరుకుందన్నారు. పాలకవర్గం ఏర్పాటు జరిగిన వెంటనే క్రాప్ లోన్ గరిష్ట పరిమితి రూ. 1లక్ష నుండి రూ.1 లక్ష యాభై వేలు పెంచుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా లోన్ల విషయంలో పాత పుస్తకాలు అవసరం లేకుండా నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఈ పాలకవర్గం క్రాప్ లోన్ బడ్జెట్ రూ. 100 కోట్లకు పైగా తీసుకొచ్చామన్నారు. అదేవిధంగా నూతన పథకాలు ఎన్.ఎల్.ఎం, గ్రామీణ ప్రాంతాలలో గృహ రుణాలు, సొసైటీలకు గోడౌన్ నిర్మాణాల కోసం వరల్డ్ లార్జ్ గ్రైన్ స్టోరేజ్ ప్రాజెక్టు, ఇతర పథకాలను తీసుకురావడంతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ఈ పాలకవర్గం నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని వివరించారు. ఈ అభివృద్ధికి సహకరించిన పాలకవర్గాన్ని, బ్యాంకు సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పాశం సంపత్ రెడ్డి, కొండా సైదయ్య, విరిగినేని అంజయ్య, గుడిపాటి సైదయ్య, శ్రీ ధనావత్ జయరాం, బంటు శ్రీనివాస్, కోడి సుష్మ, కొమ్ము కరుణ, కె. వీరస్వామి, బ్యాంకు సీఈఓ శంకర్ రావు, బ్యాంకు జిఎం నర్మద, బ్యాంకు డీజీఎంలు, ఎజిఎంలు, బ్యాంకు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వెలిమినేడు పాల సంఘం అధ్యక్షుడిగా మారగోని యాదయ్య

**చిట్యాల రూరల్, జూన్ 30, ప్రభాతవార్త :** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షుడిగా మారగోని యాదయ్యను సోమవారం జరిగిన సమావేశంలో డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




## విద్యార్థులకు నోటుబుక్కుల అందజేత

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం గిరి ప్రదక్షణాల ప్రారంభకులైన ఆత్మరామ్ మహారాజ్ మల్యాల మండలం లోని విద్యార్థులకు నోటుబుక్కులను పంపించగా, వాటిని సోమవారం మండలం లోని రామన్నపేట గొల్లపల్లి పోతారం నూకపల్లి మద్దుట్ల ప్రాథమిక పాఠశాలకు చెందిన 200 మంది విద్యార్థులకు అందజేశారు, ఈ సందర్భంగా నూకపల్లి పాఠశాలలో మొక్కలు నాటారు, కార్యక్రమంలో మల్యాల ఎంఈఓ విజయ సింహారావు, నాయకులు మేకల మహేష్, నేరెళ్ల సతీష్ రెడ్డి ,కెల్లేటి రమేష్ ,వెలుమ లక్ష్మారెడ్డి, పన్నాల రవీందర్ రెడ్డి ,కిషన్ రెడ్డి ,కొత్తకొండ శ్రీనివాస్, కంటే అరుణ్, ముద్దం శ్రీనివాస్, మిలిటరీ శ్రీనివాస్ తో పాటు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## కట్ల గంగయ్య మృతి తీరని లోటు

గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణానికి చెందిన కట్ల గంగయ్య గౌడ్ గీతా కార్మికుని మృతి తీరని లోటు అని పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు ఈ మేరకు చొప్పదండిలో ఆయన అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు అనారోగ్యంతో ఆయన మృతి చెందడంతో కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలుగు మల్లారెడ్డి గౌడ సంఘం అధ్యక్షులు పెరుమండ్ల గంగయ్య గౌడ్ పలువురు పాల్గొన్నారు

## పదవి విరమణ పొందిన ఏ ఎస్ ఐ కిష్టయ్య

గంగాధర,ప్రభాత వార్త..

గంగాధర పోలీస్ స్టేషన్ లో గత కొన్ని నెలలు గా విధులు నిర్వస్తున్న ఏ ఎస్ ఐ కిష్టయ్య సోమవారం రోజున పదవి విరమణ చేస్తున్న సందర్భంగా ఎస్ ఐ వంశీ కృష్ణ,కిష్టయ్య కు పోలీస్ సిబ్బంది తో కలిసి ఘనంగా సత్కరించారు,కిష్టయ్య తన 38 సంవత్సరాలసర్వీస్ లో పోలీస్ డిపార్ట్మెంట్ కు ఎన్నో సేవలు అందించారు.పదవి విరమణ తర్వాత తన శేషా జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో గంగాధర ఎస్సై వంశీకృష్ణ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# ప్రజావాణికి ఆదరణ కరువు

## -అధికారుల గైరాజర్‌ీ

ప్రభాతవార్త-కోనారావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి స్పందన కరువైంది. ఈ ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలి కానీ అధికారులు ప్రజావాణికి హాజరు కావడం లేదు రాష్ట్ర ప్రభుత్వం మండల ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది కానీ అధికారుల గైరాజలతో మండల ప్రజలు సమస్యలు విన్నవించుకుందామంటే అధికారులు రావడం లేదని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్తున్నారు సోమవారం నిర్వహించిన ప్రజావాణికి4 శాఖల అధికారులు మాత్రమే పాల్గొన్నారూ రెండు రెవెన్యూ కి సంబంధించిన దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు పాల్గొనడం లేదని సమస్యలు పరిష్కారం కావడం లేదని దరఖాస్తు దారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆయా శాఖ అధికారులు పాల్గొని వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రైతులకు అందుబాటులోకి యూరియా

## -మండల వ్యవసాయ అధికారి సందీప్

ప్రభాతవార్త కొనరావుపేట:

కొనరావుపేట మండల రైతులకు అందుబాటులోకి యూరియా మహిళా సమైక్య సంఘాల ద్వారా పంపిణీ చేస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి పాలకుర్తి సందీప్ తెలిపారు సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని కొనరావుపేట సింగల్ విండో కొలనూరు సింగిల్ విండో ద్వారా గతంలో పంపిణీ చేశామని ఇప్పుడు రైతులకు అందుబాటులో ఉండడానికి నిమ్మ పెల్లె గ్రామంలోని విజయ భారతి సమాఖ్య సంఘం మర్తన పేట విశ్వదర్శిని గ్రామ సమైక్య సంఘం ద్వారా యూరియా పంపిణీ చేస్తామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్యంపై పట్టింపు ఏది

చందుర్తి జూన్ 30 ప్రభాతవార్త:



గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై పట్టింపుకోవడంలేదని చందుర్తి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు, సోమవారం ఆయన మాట్లాడుతూ చందుర్తి మండల కేంద్రంలో పరిశుభ్రత లోపించిందని అన్నారు, గ్రామాల్లో సర్పంచులు లేకపోవడంతో ఇన్చార్జి అధికారుల పాలన కొనసాగడంతో పారిశుధ్యం పడకేసిందన్నారు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామంలో ముఖ్య ప్రాంతాల్లో పరిశుభ్రత లోపించడంతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుద్ధం, పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

# రూరల్ రెవెన్యూశాఖ పంచాయతీ రాజ్ సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల రూరల్ రెవెన్యూ శాఖ పంచాయతీ రాజ్ సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా భావోజీపల్లి గ్రామము లో పౌర హక్కుల దినోత్సవంను నిర్వహించినట్టు రెవెన్యూశాఖ గిర్దావర్ భూమయ్య తెలిపారు ప్రతి నెల చివరి రోజున జగిత్యాల మండలంలోని ఒక గ్రామము నిర్వహించుటకు గాను సోమవారం భావజీపల్లి గ్రామములో రెవెన్యూశాఖ, పంచాయతీ రాజ్ సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో ఎస్ సి ఎస్ టి విద్యార్థులకు ప్రభుత్వ కల్పిస్తున్న స్కీంల గురించి మొదలగు అంశాలపై అవగాహన కల్పించటం జరిగింది ఈ కార్యక్రమంలో గిర్దావర్ భూమయ్య ఎస్ సి ఎస్ టి వెల్ఫేర్ ఆఫీసర్ అర్చన పంచాయతీ కార్యదర్శి శ్రీనువాస్ కారోబర్ భరణి పాల్గొన్నారు

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలు భక్తులు పవిత్ర ధర్మ గుండం వద్ద పుణ్య స్నానాలు ఆచరించి తలనీలాలు, కోడె మొక్కులు చెల్లించుకొని, స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు దాదాపు 25వేల మంది భక్తులు తరలి వచ్చారని ఆలయయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# జర్నలిస్టుల పిల్లలకు విద్యలో వంద శాతం రాయితీ కల్పించాలి

## - టియుడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా

వేములవాడ, ప్రభాతవార్త:



ఎలాంటి జీతభత్యాలు లేకుండా సమాజ హితానికై ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు విద్యలో వంద శాతం రాయితీ కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్‌ల సంఘం (టియుడబ్ల్యూజె హెచ్ 143) రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా విజ్ఞప్తి చేశారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు వినతి పత్రాన్ని మర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులలో చాలా మంది పేద, మధ్య తరగతి వర్గాల వారే ఉన్నారని, ప్రైవేట్ పాఠశాలల్లో వారి పిల్లలకు నూటికి నూరు శాతం ఫీజు రాయితీతోపాటు పాఠ్య పుస్తకాలను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో కొందరు ప్రైవేట్ విద్యా సంస్థల వారు డీఈఓ ఉత్తర్వులను అమలు చేయలేదని, ఈసారి ఖచ్చితంగా ప్రతి విద్యా సంస్థలో అమలయ్యే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనికి కలెక్టర్, డీఈఓ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజె జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, తంగళ్లపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు గడదాసు ప్రసాద్, కొలిపాక నర్సయ్య, సయ్యద్ అలీ, జితేందర్ రావు, లింగం గోపి, కొత్వాల్ శ్రీనివాస్, జిల్లా రమేష్, రాజశేఖర్, సాగర్, షేక్ రియాజ్, విష్ణు, గంగాధర్, దుబ్బాక రాజు, మధుసాగర్, దేవేందర్, దేవరాజు, అనిల్ రావు, అజారోద్దీన్ తదితరులున్నారు.

# మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్

గంబీరావుపేట,ప్రభాతవార్త:

మైనర్ డ్రైవింగ్ పై గంధరావుపేట మండల కేంద్రంలో పోలీస్ సిబ్బంది సోమవారము స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపినచో జరిమానా విధించబడునున్నట్లు తెలిపారు. పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని తద్వారా ఎదురయ్యే పరిణామాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఎవరైనా మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడిన పక్షంలో వారిపై కేసులు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

# మొక్కల పరిరక్షణ ఏది.!

## ప్రకృతి వనాలకు ఆదరణ కరువు..

ప్రభాతవార్త కొనరావుపేట:



ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన ప్రకృతి వనాలు అస్తవ్యస్తంగా మారాయి. దీంతో పకృతి వనలకు ప్రజల నుండి ఆదరణ కరువైంది. కోనరావుపేట మండలంలో అన్ని గ్రామాలలో గత ప్రభుత్వం ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది కానీ కొనరావుపేట మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన ప్రకృతి వనం పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా మారాయి. ఎవరు పట్టించుకోకపోవడంతో చెట్లు విరిగిపోయి కింద పడి ఉన్నాయి. ప్రకృతి వనమంతా పిచ్చి మొక్కలతో నిండిపోయింది అందులోకి వెళ్ళడానికి ప్రజలు భయపడుతున్నారుగతంలో నాటిన మొక్కలన్నీ ఎండిపోయినయి అందులో అపరిశుభ్రత గా మారాయి నిత్యం అధికారులు ప్రకృతి వనం ముందు నుండే వెళ్తారు కానీ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు అన్నారు ఇకనైనాఅధికారులు స్పందించి అపరిశుభ్రంగా మారిన ప్రకృతి వనాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.

# కిష్టంపేటలో పౌర హక్కుల దినోత్సవం

చందుర్తి జూన్ జూన్ 30 ప్రభాతవార్త:



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో సోమవారం పౌర హక్కుల దినోత్సవం( సివిల్ రైట్స్ డే) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ ఐ మహేందర్ మాట్లాడుతూ, రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు,.పౌర హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, గ్రామంలో కుల వివక్షత చూపుతే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు, ఈ సందర్భంగా అంటరానితనం నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేశారు, ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రంగస్వామి, పంచాయతీ కార్యదర్శి పర్షరాం, మాజీ సర్పంచులు, కొమ్ము నరేష్, అంబిరి కల్పన నరేష్, కోమటి రెడ్డి సత్తి రెడ్డి,కొమ్ము రాజయ్య,మాజీ ఎంపిటిసి మొకానపెల్లి మంజుల దేవరాజు, రెవెన్యూ సిబ్బంది తిరుపతి గ్రామస్తులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చందుర్తి ఎంపీడీవోకు సన్మానం

చందుర్తి జూన్ 30 ప్రభాతవార్త:

చందుర్తి ఎంపీడీవో గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాధ ను చందుర్తి సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైరగోని రమేష్, అబ్రహం, రమేష్ రావు, బత్తుల కమలాకర్, ప్రసాద్, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రమాదేవి పాల్గొన్నారు.



## హాస్టల్‌ను మరో బిల్డింగ్‌లోకి మార్చాలని వినతి

గోదావరిఖని,ప్రభాతవార్త:



గోదావరిఖని సప్తగిరి కాలనీలోని మహాత్మాగాంధీ,జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ బాలుర హాస్టల్స్‌ను బిల్డింగ్ మార్చాలని అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీకి నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ వినతి పత్రాన్ని సమర్పించారు.హాస్టల్ బిల్డింగ్ శిథిలావస్తకు చేరిందని, వర్షాకాలంలో విద్యార్థులకు ఎప్పుడూ ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు.దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు.హాస్టల్‌ను వేరే బిల్డింగ్‌కు మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నమతాబాద్ కిరణ్ జీ, పవన్ తదితరులున్నారు.

## యాదవ సంఘము నాయకుల ముందస్తు అరెస్ట్

జూలపల్లి,ప్రభాతవార్త:



హైదరాబాదు ఇందిరాపార్కులో సోమవారం తలపెట్టిన యాదవ్ ల ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న జూలపల్లి యాదవసంఘం నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అరెస్ట్ అయిన వారిలో జూలపల్లి అ ఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు దాడి కొమురయ్య, కొమ్మ ఐలయ్య,మారం కొమురయ్య తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన ఎమ్మెల్యే


గోదావరిఖని, ప్రభాతవార్త:



పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామంలో రామగుండం ఎమ్మెల్యే సోమవారం ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుస్తుందని అన్నారు. నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. అదనంగా మరో వెయ్యి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీఎన్జీవో జిల్లా అధ్యక్షుని పుట్టినరోజు శుభాకాంక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిరియాల నాగేందర్ రెడ్డిని పుట్టినరోజు సందర్భంగా సోమవారం కలెక్టరేట్ ఆవరణలో జగిత్యాల జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో కందుకూరి పూర్ణచందర్ ఘనంగా సన్మానించి శాలువాతో శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పోరుమల్ల వెటర్నరీ అసిస్టెంట్ గరిగంటి రవి కార్యాలయపు పర్యవేక్షకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ సేవలందించిన లయన్ పూదరి దత్తా గౌడ్‌కు పురస్కారం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పూదరి దత్తాగౌడ్ తాను చేసిన సేవలకు గాను పురస్కారం అందుకున్నారు. ఆదివారం రాత్రి మంచిర్యాలలోని వి స్క్వేర్ బాంకెట్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో దత్తాగౌడ్‌కు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జీ గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ప్రశంస పురస్కారం అందజేశారు. 2024-25 లయనిస్టిక్ సంవత్సరానికి గాను ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలనుండి 2258 మంది పేద ప్రజలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి వారి కళ్ళలో వెలుగులు నింపారని, ఉచిత రవాణా, భోజన వసతులు కల్పించారని గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు కొనియాడారు. సేవా కార్యక్రమాల్లో సహకరించిన చల్మెడ ఆనందరావు ఆసుపత్రి నేత్రవైద్య విభాగాధిపతి డాక్టర్ రఘు, చిదుర సురేష్, కట్కూరి సత్యనారాయణ, మదర్ ఖాన్, సయ్యద్ ఇలియాజ్, అబ్దుల్ వాసే, ఆకుల మల్లేష్, అయిలి మారుతి, ముబీన్, నిఖిల్, లావణ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప గవర్నర్‌లు లయన్ సింహారాజు, కోదండ రాములు, మోర భద్రేశం పాల్గొన్నారు.

## జూలై 9 దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడ్తూ, మతోన్మాద చర్యల ద్వారా కార్మికవర్గ ఐక్యతకు విచ్ఛిన్నం చేసే చర్యలకు ప్రతిఘటించేందుకు జ్యులై 9న దేశవ్యాప్త సమ్మెలో జయప్రదం చేయాలని తెలంగాణా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాల స్వామి పిలుపునిచ్చారు. సిఐటియు పెద్దపల్లి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వాగునాయక్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే కార్మికవర్గాన్ని బలిచ్చేందుకే 4 లేబర్ కోడ్స్ తీసుకవచ్చిందని అన్నారు. దశాబ్దాల పాటు కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికవర్గంపై ఉన్నదని అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బిక్షపతి, వాగు నాయక్, దేవేందర్, సీపెల్లి రవీందర్, నాయకులు మట్ల నాయక్, బాబు గౌడ్, సాయి కృష్ణ, రమేష్, నాగరాజు, శ్రవణ్, రాజయ్య, సుధాకర్, కృష్ణాకర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## ఎంర్టీ డి ఇ ఇ కి శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల ఎంర్టీ డి ఇ ఇ గా బాధ్యతలు చేపట్టిన గోపికృష్ణ ను మరియు బదిలీ పై వెళ్ళిన డి ఇ ఇ రవీందర్ ని సోమవారం1104 సిటీ సర్కిల్ అధ్యక్ష కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మంథని వార్త



## బొక్కల వాగు పైన వంతెన నిర్మాణం కోసం స్థలం పరిశీలన

మంథని, ప్రభాతవార్త:



మంథని పట్టణ శివారులోని బోయిని. పేట, కూచిరాజుపల్లి మధ్యలో నిర్మించే హైలెవల్ వంతెన నిర్మాణం అధికారులు కోసం స్థలం చేసారు. గురువారం ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని పట్టణ లోని బోక్కల వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ స్థలం ను స్థానిక నాయకుల తో పాటు ఐ.బి.ఇ.ఇ బలరామయ్య పరిశీలన చేశారు. గతంలో ఈ బ్రిడ్జి బొక్కల వాగుపై కూచిరాజ్ పల్లి వద్ద ప్రతి పాదించారు, ఆర్.ఆండ్ బి శాఖ ఆధ్వర్యాన 9.6 కిలోమీటర్ల శ్రీపాద బైపాస్ ఫోర్లేన్ రహదారి రూ .160 కోట్ల రూపాయలతో చేపడుతున్న కారణంగా,ఈ బ్రిడ్జి నిర్మాణ స్థలం స్థానికుల సూచన మేరకు మార్పు చేయాలని శ్రీధర్ బాబు గారు అధికారులను ఆదేశించిన తరుణంలో క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి,నిర్మాణం చేయనున్నట్లు ఇఇ బలరామయ్య తెలిపారు,ఎఇఇ నిఖిల్,అధికారుల తో పాటు కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్ కాచె,పోలు శివ,ఉప్పట్ల శ్రీనివాస్, నక్క శంకర్, సురేందర్ రెడ్డి,గుండ రాజు,పర్శవేన మోహన్ యాదవ్, అటెం రాజు, బయ్య లింగయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృ త జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు.ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ కోర్టు ఎజిపిగా ముస్కె రవి కుమార్



గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని సీనియర్ సివిల్ కోర్టు ఎజిపిగా న్యాయవాది ముస్కె రవి కుమార్ నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సోమవారం సీనియర్ సివిల్ కోర్టులో ఆయన ఎజిపిగా బాధ్యతలు స్వీకరించారు.కాగా నేటి నుంచి 3 సంవత్సరాల వరకు ప్రభుత్వం తరుపున కోర్టులో కేసులను వాధించనున్నారు. తన నియామకానికి కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్, లీగల్ సెల్ ఛైర్మన్ కొప్పుల శంకర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా ముస్కె రవి కుమార్ సీనియర్ సివిల్ కోర్టు ఎజిపిగా నియమితులవ్వడం పట్ల గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

# మంత్రి అడ్లూరికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం మండలంలోని స్థానిక మార్కెట్ యార్డులో గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు చామనపల్లి,బొమ్మరెడ్డిపల్లి గ్రామాలకు సంబంధించిన గొర్లకాపర్ల గొర్రెలు మరణించగా వారికి ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన పరిహార చెక్కులను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ తో కలిసి బాధిత కుటుంబాలకు అందజేసారు.అనంతరం నంది మేడారం గ్రామాల్లో 80 ఇందిరమ్మ ఇళ్లకు ప్రెసిడింగ్ కాపీలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం 65 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్ల నిర్మాణానికి,35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న కరెంట్ పోల్స్ ఏర్పాటుకు సంబంధించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ అమిత్ షా గారు గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం లో జరిగిన అవినీతి గురించి ఎందుకు విచారణ జరిపించలేదని,సిబిఐ,ఏసిబి, ఈడి అన్ని మీ చేతుల్లో ఉన్నాయి, ఎందుకు గత ప్రభుత్వంలో కాళేశ్వరం పైన ఫోన్ ట్యాపింగ్ పైన విచారణకు ఆదేశించలేదని,అర్హులైన ప్రతి పేదవారికి లబ్ధి చేకూరే విధంగా రాహుల్ గాంధీ ఆదేశాలు,సూచన మేరకు సన్నబియ్యం పంపిణీ,రెండు వందల ఫ్రీ



కరెంట్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఇందిరమ్మ ఇళ్లు,రుణమాఫీ, రేషన్ కార్డుల జారీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని,గత ప్రభుత్వంలో ఉన్న పాలకులు పేదలకు ఇళ్లు నిర్మించి ఇచ్చారా అని, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత పేద వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని,ఏదో వచ్చాము కదా ఏదో ఒకటి మాట్లాడాలి కదా అన్న విధంగా అమీషా మాటలు వున్నాయని,ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం పైన బురద జల్లే ప్రయత్నం మాత్రమే తప్ప మరేమీ కాదని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

ఎండపల్లి ప్రభాతవార్త:



పౌరహక్కులపై ప్రతి ఒకరు అవగాహన కలిగి ఉండాలని అధికారులు పేర్కొన్నారు.మండలంలోని చర్లపల్లి గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన మండల స్థాయి అధికారులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలుంటాయన్నారు. భంగం కలిగించినవారు ఎవరైనా సరే శిక్షార్హులవుతారన్నారు. కులవివక్ష, అంటరానితనం, వృద్ధులు, దళిత, వెనుకబడిన, తదితర హక్కుల గురించి వివరించారు. కులమతాలకు అతీతంగా అందరు కలిసి ఉండాలని సూచించారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారికి రాజ్యాం గం హక్కులు కల్పించిందన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామచంద్రం మండల వ్యవసాయ అధికారి మహేష్ రెవెన్యూ గిర్దావర్ అన్వేష్ సాంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారి మహమ్మద్ అప్సర్, సి సి తిరుపతి, ఏఎస్ఐ రాజేశం కానిస్టేబుల్ మల్లేష్ తాజా మాజీ సర్పంచ్, నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరనికి అనూహ్య స్పందన

ఎండపల్లి ,ప్రభాతవార్త:



మండలంలోని కొండాపూర్ గ్రామంలో సోమవారం సన్ రైజ్ హాస్పిటల్ కరీంనగర్ వారి సౌజన్యంతో మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, తాటిపర్తి శైలేందర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరనికి గ్రామస్తులు పెద్ద ఎత్తున్న తరలి వచ్చారు. 150 మందికి గుండె సంబంధిత నిర్ధారణ పరీక్షలు, రక్త పోటు, మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించి ఉచిత మందులు పంపిణి చేశారు.ఈ ఉచిత వైద్యం శిబిరం పట్ల గ్రామస్తులు హర్షం వేక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సన్ రైజ్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, మార్కెటింగ్ వారు తదితరులు పాల్గొన్నారు

## ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యం

**- మండల విద్యాధికారి హరిప్రసాద్**

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమని మండల విద్యాధికారి హరిప్రసాద్ అన్నారు. ముత్తారం మండలంల శాలగుండ్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారత ప్రభాకర్ సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆయనకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి హరిప్రసాద్ హాజరై పదవీ విరమణ పొందిన భారత ప్రభాకర్‌కు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు. శేష జీవితం కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాల నడుమ ఆనందంగా గడపాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుహాసినీ, ఖమ్మంపల్లి ప్రధానోపాధ్యాయులు రాంబాబు, మండల ఉపాధ్యక్షులు సదానందం, సంతోష్ తదితరులున్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన భారత ప్రభాకర్ బేసిక్ మ్యాథమెటిక్స్ పుస్తకాన్ని ఆవిష్కరించి 500 మంది విద్యార్థులకు బహుకరించారు.

## రెండు నెలలు చేపలు రొయ్యల వేట నిలిపివేత

**జిల్లా మత్సశాఖ అధికారి సురేష్ బాబు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ నిబంధన ప్రకారం జులై ఆగస్టు రెండు నెలలు మత్స్యకారులు చేపలు రొయ్యలు వేట చేయకూడదని జిల్లా మత్స్య శాఖ అధికారి సురేష్ బాబు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 186 పశుసంవర్ధక శాఖ మత్స్యశాఖ నవంబర్ 25 ,2995 ను అనుసరించి జులై ఆగస్టు మాసములో వర్షాలకు నదులలో నీటి ప్రవాహం అధికమై నదులలో ఉండే వివిధ రకాల చేపలు సహజంగా ప్రేరణ చెంది లక్షల కోట్ల సంఖ్యలో సంతానంను చేయట వలన చేపల ఉత్పత్తి పెరిగి చేపల వేటపై ఆధారపడే మత్స్యకారులకు ఉపాధి దొరుకుతుంది ఒకవేళ ఈ సమయంలో చేపల వేట చేస్తే తల్లి చేపలు చనిపోయే ప్రమాదం ఉంది అలా తల్లి చేపలు చనిపోవడం వలన భవిష్యత్తులో చేపల సంతతి తగ్గి పోయి మత్స్యకారులకు తీవ్రంగా నష్టం వాటిల్లడంతో పాటు ఉపాదికోల్పోయే అవకాశం ఉందికావున మత్స్యకారులు2025 జూలై 1 నుండి 2025 ఆగస్టు 31 వరకు ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ గోదావరి నదిలో చేపలు రొయ్యల వేట చేయకూడదని ఆదేశాలు పాటించని మత్స్యకారులపై చట్టరిత్యా తగు చర్యలు తీసుకోబడతాయని జగిత్యాల జిల్లా మత్స్య శాఖ అధికారి తెలిపారు

# ధర్మపురి వార్త

## శిథిలమవుతున్న జనరేటర్

**-పట్టించుకోని అధికారులు**

గొల్లపల్లి, ప్రభాతవార్త :



విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు విధులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు గొల్లపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనరేటర్ శిథిలావస్థకు చేరింది.తహసీల్దార్ కార్యాలయం లో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు ఇతర విధులు నిర్వహిస్తుండగా విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడినప్పుడు విధులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు విద్యుత్ సరఫరా అందించడానికి జనరేటర్ను ఏర్పాటు చేశారు.జనరేటర్ ఉపయోగం లేకపోవటంతో జనరేటర్ ను బయట పడేశారు.బయట ఉం డటం రెవెన్యూ అధికారులు పట్టుకున్న అక్రమ ఇసుకను తీసుకువచ్చి జనరేటర్ చుట్టు పోయడం తో ఎండకు ఎండుతూ వానకు నానుతూ జనరేటర్ శిథిలావస్థకు చేరింది.అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ప్రజాధనం వృథాగా శిథిలావస్థకు చేరిందని ప్రజలు అనుకుంటున్నారు. లక్షలు పోసి వెచ్చించి ప్రజాదనంతో కొనుగోలు చేసిన వస్తువులను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు

## బాధిత కుటుంబానికి మాజి మంత్రి పరామర్శ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం లోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొలిశెట్టి లక్ష్మణ్ తండ్రి రాజయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సోమవారం మాజి మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు.రాజయ్య చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జెలెందర్,నాయకులు పాదం రమేష్,ఓరగంటి అశోక్ రావు,కాన్పెల్లి హనుమన్లు, బలభక్తుల కిషన్,అలిశెట్టి రవీందర్, సిద్ధంకి మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బొలిశెట్టి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రామ్ మోహన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే దంపతులు

సత్తుపల్లి జూన్ 30 ప్రభాత వార్త

సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రామ్మోహన్ రెడ్డి అనారోగ్యంతో ఖమ్మం ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు సోమవారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. అనంతరం రామ్మోహన్ రెడ్డి ఆరోగ్య విషయాలు గురించి అడిగి త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని ఎమ్మెల్యే దంపతులు ఆయనకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఎండి కమల్ పాషా, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

# మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



మిడ్ మానేర్ ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు. మిడ్ మానేర్ ప్రాజెక్ట్ బోయినపల్లి మండలంలోని ముంపు గ్రామాలు కొదురుపాక, వరద వెల్లి, నీలోజిపల్లి గ్రామాలకు చెందిన నిర్వాసితులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ఇండ్లకు పరిహారం, 18 ఏండ్లు నిండిన యువతకు పరిహారం రాలేదని, కమ్యూనిటీ హాళ్లు, ఆలయాలు, ఆర్టీసీ బస్ షెల్టర్, స్కూల్ బిల్డింగ్ పరిహారం రాలేదని ఇతర సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. మానవతా దృక్పథంతో అందరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అర్హులందరికీ పరిహారం, మిగితా బెనిఫిట్స్ వచ్చేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. దరఖాస్తులపై మరోసారి అధికారులతో సర్వే చేయిస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తానని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రత్యేక శిబిరం ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తాము....నవరకొదురుపాకలో గురువారం, వరద వెల్లిలో శుక్రవారం, నీలోజిపల్లిలో శనివారం రెవెన్యూ అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, నిర్వాసితుల నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులైన దరఖాస్తులను 15 రోజులలోపు పరిష్కరిస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ఆయా గ్రామాల నిర్వాసితులు తమ సమస్యల పై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో ఎస్సీసీ రాధాబాయ్, బోయినపల్లి తహసీల్దార్ నారాయణ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలుర హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్

- ఇద్దరు విద్యార్థులకు అస్వస్థత..
- ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ప్రారంభమై ఇంక నెల రోజులు గడవకముందే జమ్మికుంట పట్టణ శివారులోని సర్కారు సాంఘీక, సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం రాత్రి విద్యార్థులు తిన్న ఆహారం ఫుడ్ పాయిజన్ కావడంతో తొమ్మిది తరగతి చదువుతున్న హర్షవర్దన్, మణిశరణ్‌లకు ఒక్కసారిగా వాంతులు, విరోచనలు కావడంతో సోమవారం ఉదయం హుటాహుటిన జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు తరలించారు. ప్రభుత్వ వైద్యులు విద్యార్థులు ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు తీసుకున్న ఆహార పదార్థాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు విద్యార్థులు ఆసుపత్రికి గురికావడంతో ఆసుపత్రి వైద్యులు వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు గ్రామాల నుండి హుటాహుటిన జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలివచ్చారు. మా పిల్లలు ఆదివారం రాత్రి తిన్న ఫుడ్ వల్లనే ఫుడ్ పాయిజన్ అయిందని, దీనికి పూర్తిగా పాఠశాల నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లనే జరిగిందని హర్షవర్దన్, మణిచరణ్‌ల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆసుపత్రి వైద్యులు వారికి ఎలాంటి అపాయం లేదని, చికిత్స అందిస్తున్నామని విలేకరులకు తెలిపారు. ఈ ప్రభుత్వ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 457 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకున్నారని, ప్రస్తుతానికి 300మంది విద్యార్థులు హాస్టల్‌లో ఉంటున్నారని పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ లచ్చయ్య ప్రభాతవార్తకు తెలిపారు. విద్యార్థులకు వాంతులు, విరోచనాలు కావడానికి ఆదివారం నాడు వారి తల్లిదండ్రులు బయటి నుండి తీసుకువచ్చిన పలు రకాల ఆహార పదార్థాలు తినిపించడం వల్లనే అల జరిగి ఉంటుందని, హాస్టల్‌లో 300మంది పిల్లలు భోజనం చేయగా, మిగతవారికి ఎవరికి ఏమి కాలేదని ప్రిన్సిపల్ లచ్చయ్య తెలిపారు. తల్లిదండ్రులు వర్షాకాల వాతవారణ పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని తమ పిల్లలకు ఎలాంటి బయటి తినుబండరాలు హాస్టల్‌కు తీసుకురావద్దని ప్రిన్సిపల్ లచ్చయ్య తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం

## ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్,ప్రభాతవార్త:



అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మండలంలోని భూ పతిపూర్ ఐత్రాజ్ పల్లి, నారాయణరావు పల్లి, గొల్లపల్లి తదితర గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి అనంతరం లబ్ధిదారులకు ఇందిర మ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద అర్హులకు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు తప్పకుండా దశలవారీగా అందిస్తామని గత బీఆర్ఎస్ ప్రభు త్వం 10 ఏళ్లుగా డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని ఎన్నో మాయమాటలు చెప్పి ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా అందివ్వలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సీఎం రేవంత్ రెడ్డి 18 నెలలు గడవక ముందే ఇందిరమ్మ ఇండ్లు అర్హుల కు అందిస్తున్నామని పేర్కొన్నారు.రైతులకు వడ్ల ధాన్యాన్ని కటింగ్ లేకుండా తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లిలో మాత్రమే జరుగుతుందని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అన్నిటిని ప్రభుత్వం నెరవేస్తుందని అన్నారు. రైతులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక విధాలుగా లబ్ధి పొందారని గుర్తు చేశారు.రేషన్‌బియ్యం స్థానంలో సన్న బియ్యం అందించడం ఒక తెలంగాణ రాష్ట్రంలోనే కొనసాగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈజీఎస్ కింద చేపట్టిన సిసి రహదారిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు,పన్నాల రాములు, గుజ్జేటి వెంకన్న, దామోదర్‌రావు,చిలుక సతీష్, ఎంపీడీవో దివ్యదర్శనరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :




ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీ కృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటి కప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధి కారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తున్న కమిషనర్ పై కుట్ర

-- దళిత సంఘాలు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:



హుజురాబాద్ మున్సిపల్ ప్రాంత సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న కమిషనర్ కేంసారపు సమ్మయ్య పై కొంత మంది వ్యక్తులు కుట్రపూరితంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మారేపల్లి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కలవల మల్లయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కుమార్, కే. సంపత్ కుమార్ లు పేర్కొన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ... హుజురాబాద్ కమిషనర్ గా సమ్మయ్య బాధ్యతలు తీసుకున్న రోజు నుండి మున్సిపల్ అభివృద్ధి కోసం అన్ని వార్డుల్లో పారిశుద్ధ్యం బాగు చేయడం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడని అన్నారు. హుజురాబాద్ మున్సిపల్ చరిత్రలోనే అందరి ఉద్యోగులు, ప్రజల సహకారంతో 100 శాతం ఆస్తి పన్నును వసూలు చేసి రాష్ట్రంలో మున్సిపాలిటీకి ఖ్యాతి తీసుకొని వచ్చారని అన్నారు. హుజురాబాద్ ను పారిశుద్ధ్యంలో మంచి స్థానంలో నిలబెట్టడానికి స్వచ్ఛ హుజురాబాద్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అందరి సహకారంతో ఎగ్జిబిషన్ సైతం నిర్వహించి జిల్లా అధికారులచే శభాష్ అనిపించుకున్నారు. వేసవి సెలవుల్లో బాలలు, విద్యార్థులు, యువకులు, ఇతర వ్యాపకాలకు ఆకర్షితులు కాకుండా ఉండేది కోసం అందరి సహకారంతో వేసవి కాలంలో ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని నెల రోజులపాటు నిర్వహించారని అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపడుతూ అన్ని వార్డులను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొని కమిషనర్ ముందుకు వెళ్తున్న విషయం ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ అన్ని పనుల్లో తాను కూడా భాగస్వామ్యం అవుతూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న కమిషనర్ సమ్మెపై కావాలని రోడ్ద భరద్వాజ్ తప్పుడు ఆరోపణలు చేశారని అన్నారు. డిజిటల్ కి ఎక్స్పైర్ కావడం వల్లనే కాంట్రాక్టు కేటాయింపులు ఆలస్యమైందని, దీనిని అర్థం చేసుకోలేని వ్యక్తులు అనవసరంగా అసత్య ఆరోపణలు చేశారని అన్నారు. గతంలో భరద్వాజ్ కాంట్రాక్టర్ తనకు కేటాయించిన పనిలో కొంత భాగము పూర్తిచేసి మిగతాది వదిలి వేశాడని అన్నారు. అభివృద్ధి చేస్తున్న వ్యక్తులపై నిందలు మోపడం సరికాదని వారు అన్నారు.